విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
ద్విభాషా దినపత్రిక
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 242 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 4 అక్టోబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 242 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 4 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా: పవన్ కల్యాణ్



తిరుపతి: సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే తిరుపతికి వచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇతర మతాలను గౌరవించేది సనాతన ధర్మమని వివరించారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన వారాహి సభలో ఆయన మాట్లాడారు. "ఏడుకొండల వాటికి అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటాం. అన్నీ ఓట్ల కోసమే చేస్తామా? ఓట్ల కోసమే మాట్లాడతామా? నా జీవితంలో ఇలా మాట్లాడే రోజు వస్తుందని ఊహించలేదు. నాకు అన్యాయం జరిగితే బయటకు రాలేదు. తిరుమలలో అపచారం జరుగుతోంది.. సరిదిద్దండి అని గతంలో చెప్పా. పట్టించు కోలేదు. అందుకే 11 సీట్లకే పరిమితమయ్యారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది. కలియుగంలో ధర్మానికి ప్రతిరూపం వేంకటేశ్వరస్వామి. ఇతర మతాలను చూసి నేర్చుకోవాలి. సనాతన ధర్మానికి కొన్ని దశాబ్దాలుగా అవమానం జరుగుతూనే ఉంది. మనం గౌరవం ఇవ్వడంలేదు. సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చా. డిప్యూటీ సీఎంగా, జనసేన అధినేతగా ఇక్కడికి రాలేదు. హిందువుగా.. భారతీయుడిగా ఇక్కడికి వచ్చా. భిన్నత్వంలో ఏకత్వం చూపేది సనాతనధర్మం. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేశారు. తిరుమలకు వెళ్తే నా కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించా. నేను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేసి మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు..**


"దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి. రాముడిని తిడితే నోరెత్తకూడదు.. మనది లౌకికవాద దేశం అంటారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా? లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదు? సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారు. సనాతన ధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినపడవు. బంగ్లాదేశ్.. ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకున్నా ఎవరూ మాట్లాడరు. సనాతన ధర్మాన్ని అంతం చేయాలని కొంతమంది అనుకుంటున్నారు" అని పవన్ అన్నారు.

# జనవరి నుంచి అమల్లోకి పీ4 విధానం: సీఎం చంద్రబాబు



అమరావతి: నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు అన్నారు. 15శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవలరంగంలో వృద్ధిపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత పదేళ్లలో పరిస్థితులను వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. ప్రతి శాఖలో కొత్త పాలసీలు తీసుకొస్తున్నామని, వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయ రంగంలో సమగ్ర యంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని, ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా.. నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని గుర్తు చేశారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఏపీ జీఎస్‌డీపీలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని, ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని వివరించారు. 2014-15 మధ్య ఏపీ ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031కి పెరిగిందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ..ఏపీ తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జనవరి నుంచి పీ4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు..సంపన్నులు, సంస్థలు సీఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్ లా దోహదపడాలన్నారు.

# బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారి భక్తులకు ఈవో కీలక సూచన..



అమరావతి: శ్రీవారి సాలికట్ల బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతీ రోజు వాహన సేవలు ఉదయం 8 గంటలకు..రాత్రి 7 గంటలకు నిర్వహించనున్నట్లు ఈవో శ్యామలరావు వెల్లడించారు. గరుడ వాహన సేవ 8వ తేదీ రాత్రి జరుగుతుందన్నారు. వాహన సేవ దర్శనంతో పాటు మూలవిరాట్టు దర్శనం భక్తులకు సంతృప్తికరంగా కల్పిస్తామని చెప్పారు. బ్రహ్మోత్సవాల వేళ తొమ్మిది రోజుల పాటు ఆర్జిత సేవలతో పాటు అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల కోసం ప్రత్యేకంగా 1250 మంది విజిలేన్స్, 3900 మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. 24 ప్రాంతాల్లో 4 వేల వాహనాలు పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో పేర్కొన్నారు. వైద్య సేవల కోసం అదనంగా 45 మంది డాక్టర్లు, 65 మంది మెడికల్ సిబ్బందిని నియమించామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 155257 నెంబర్‌తో ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిత్యం 400 ఆర్టీసీ బస్సుల ద్వారా 2 వేల ట్రిప్పులు నడిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. 21 రాష్ట్రాల నుంచి విచ్చేసిన 160 కళాబృందాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తాయన్నారు. గరుడ సేవ రోజున సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వాహన సేవ ఉంటుందని తెలిపారు. గరుడ సేవ రోజున 24 గంటల పాటు ఘాట్ రోడ్డు, నడక దారులు తెరిచి ఉంచుతామని ప్రకటించారు. నాలుగు వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం తిరుమలకు రానున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సతీ సమేతంగా శ్రీవారికి పుట్టు వస్త్రాలను చంద్రబాబు సమర్పించనున్నారు. రేపు సాయంత్రం 4 గంటలకు విజయవాడ నుంచి సీఎం బయలుదేరనున్నారు. రేపు రాత్రి 9 గంటలకు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. రాత్రికి తిరుమలలోనే బస చేయనున్నారు. అనంతరం 5వ తేదీ ఉదయం 8 గంటలకు వకుళమాత కేంద్రీకృత వంటశాలను ప్రారంభించనున్నారు. 9 గంటలకు తిరిగి రేణిగుంట నుంచి హైదరాబాద్‌కు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.

# ముడా స్కామ్.. సిద్ధరామయ్యపై మరో ఫిర్యాదు



న్యూఢిల్లీ : ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతుంది. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్య ముడా స్కామ్‌లో సాక్ష్యాలను తారుమారు చేశారనే ఫిర్యాదు నమోదైంది. ముడా కేసులో ఫిర్యాదుదారుల్లో ఒకరైన ప్రదీప్ కుమార్ ఈ మేరకు ఈడీకి ఫిర్యాదు దాఖలు చేశారు. ఇక, తాజా ఫిర్యాదులో సీఎం కుమారుడు యతీంద్ర పేరును సైతం జోడించడం గమనార్హం. ఇదిలా ఉండగా.. ముడా కుంభకోణం కేసులో విచారణ ఎదుర్కొంటున్న సిద్ధరామయ్య ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. మైసూరులోని చాముండేశ్వరీ ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రజలు, అమ్మవారి ఆశీస్సులు ఉన్నంత వరకూ తనను ఎవరూ ఏమీ చేయలేరని సీఎం పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయలేదని, తప్పు చేసి ఉంటే ఇంతకాలం రాజకీయాల్లో ఉడడం అసాధ్యమన్నారు. జేడీఎస్ ఎమ్మెల్యే ముడా సభ్యుడు జేటీ దేవగౌడకు నిజం ఏమిటో తెలుసు కాబట్టే వేరే పార్టీలో ఉన్నా నిజం మాట్లాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. దేవగౌడ సైతం సిద్ధరామయ్యకు మద్దతుగా మాట్లాడుతూ.. భాజపాపై విరుచుకుపడ్డారు.

# కాంగ్రెస్‌లో చేరిన అశోక్ తన్వర్.. ఐదేళ్లలో నాలుగోసారి పార్టీ మార్పు



చండీగఢ్: హరియాణాలో మరో రెండు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న వేళ భాజపాకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ అశోక్ తన్వర్ కాంగ్రెస్ గూటికి చేరారు. మహేంద్రగఢ్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన 'హస్తం' పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ తన ప్రసంగాన్ని ముగించిన అనంతరం వేదికపై నుంచి అశోక్ తన్వర్ తమ పార్టీలో చేరుతున్న విషయాన్ని ప్రకటించారు. ఈ ఏడాది భాజపాలో చేరిన తన్వర్.. తిరిగి సొంత గూటికి చేరుతున్నారని పేర్కొన్నారు. 2014-19 మధ్యకాలంలో హరియాణా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న తన్వర్.. 2019 నుంచి ఇప్పటివరకు నాలుగు పార్టీలు మారడం గమనార్హం. గతంలో అశోక్ తన్వర్ గాంధీ కుటుంబానికి సన్నిహితంగా ఉండేవారు. కానీ, 2019లో భూపీందర్ సింగ్ హుడాతో తలెత్తిన విభేదాల నేపథ్యంలో హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్, ఆప్ పార్టీల్లోనూ కొంత కాలం పాటు పనిచేశారు. ఈ ఏడాది ఆరంభంలో భాజపాలో చేరిన తన్వర్.. తాజాగా అసెంబ్లీ ఎన్నికల వేళ తిరిగి సొంతగూటికి చేరారు. దశాబ్ద కాలం తర్వాత భాజపా నుంచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని తపిస్తున్న కాంగ్రెస్‌కు తన్వర్ రాక మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.

# చంద్రబాబు సీఎం మాత్రమే కాదు.. సీఈవో: మధ్యప్రదేశ్ సీఎం



దిల్లీ: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడితో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిల్లీలో భేటీ అయ్యారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అభివృద్ధి అంశాల గురించి వారు చర్చించారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్.. ఏపీలో కూటమి ప్రభుత్వ పరిపాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశంసించారు. ఆయన సీఎం మాత్రమే కాదని.. సీఈవో అంటూ కితాబిచ్చారు.

# తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా



దిల్లీ: తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు లో శుక్రవారం ఉదయం విచారణ జరగనుంది. ధర్మాసనం మరో కేసులో బిజీగా ఉన్నందున ఇవాళ జరగాల్సిన విచారణ రేపటికి వాయిదా పడింది. మరో కేసు విచారణ ఆపి లడ్డూ కేసు విచారణ జరపడం భావ్యం కాదని, శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విచారణకు తీసుకోవాలని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ధర్మాసనాన్ని కోరారు. సోలిసిటర్ జనరల్ విజ్ఞప్తిని ధర్మాసనం అంగీకరించింది. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తునకు ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే(సిట్) కొనసాగించాలా? లేదంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలా? అని సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. దీనిపై ఏ విషయాన్నీ గురువారం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ... మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, తితిదే బోర్డు మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతోకూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేథ్యంలో ఇవాళ జరగాల్సిన విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# ముంబయి నటి కేసు.. ఐపీఎస్‌ల ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా



అమరావతి: ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఐపీఎస్ అధికారులు కాంతి రాణా, విశాల్ గున్నీ, ఏసీపీ, సీఐ, హైకోర్టు న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ఈ నెల 15కు వాయిదా పడింది. కౌంటరు వేసేందుకు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్థించారు. దీంతో విచారణ ఈ నెల 15కి వాయిదా పడింది. అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. ముంబయి నటి కాదంబరీ జత్వాని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు వీరిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# రాష్ట్రంలో రానున్న రోజుల్లో జరిగేది ఇదే - జగన్



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి చంద్రబాబు పాలన పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు నెలల పాలన పైన ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుం దన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ ప్రవేశ పెట్టలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. అధికార దుర్వినియోగం తీవ్రంగా ఉందని... రానున్న రోజుల్లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని జగన్ చెప్పుకొచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పార్టీ నేతలతో జగన్ సమావేశం అయ్యారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా బడ్జెట్ ప్రవేశపెట్టలేదని.. బడ్జెట్ ప్రతిపాదిస్తే హామీలకు ఎంత కేటాయించాలో చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అది చెప్పలేకనే బడ్జెట్ ను ప్రవేశ పెట్టలేదని వివరించారు. వైసిపి హయాంలో ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసామని గుర్తు చేశారు. ఏ పథకానికి ఎంత బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టంగా చెప్పామని వివరించారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ నిధులను విడుదల చేసి అండగా నిలిచామని జగన్ పేర్కొన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదన్నారు. నాటి వైసిపి, నేటి పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించారని చెప్పారు. ఎవరి పాలనలో తమకు మేలు జరిగిందో జనం అర్థం చేసుకుంటున్నారని వివరించారు. చంద్రబాబు అబద్ధా లు మోసాలుగా మారుతున్నాయని ధ్వజమెత్తారు. చంద్ర బాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారుతు న్నాయి అన్నారు. ఆరోగ్యశ్రీ అటకెక్కిందని, రైతులకు పెట్టుబడి సాయం కూడా పోయిందని జగన్ పేర్కొన్నారు. వైసిపి హాయం కంటే ప్రస్తుతం ఇసుక రేటు అధికంగా ఉందని చెప్పారు. ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఒక్క పైసా కూడా రావటం లేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మధ్య నియంత్రణకు పెద్దపీట వేసినట్లు వివరి ంచారు. కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని.. ఓపికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల తరపున పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరిన జగన్ మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే అంటూ ధీమా వ్యక్తం చేశారు

# ఎడిటోరియల్

## ప్రమాదంలో ప్రపంచం

వరస సంక్షోభాలతో నిరంతరం నెత్తురోడే పశ్చిమాసియా అందరూ చూస్తుండగానే పూర్తి స్థాయి యుద్ధంలోకి జారుకున్నట్టు కనబడుతోంది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్, మరో ప్రధాన నగరం జెరూసలేంలపై మంగళవారం రాత్రి ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడటం, ఆ వెంటనే హెజ్బొల్లా మిలిటెంట్లు టెల్అవీవ్‌లోని మొసాద్ ప్రధాన కార్యాలయంపై క్షిపణులతో దాడిచేయటం...ఇజ్రాయెల్‌కు దన్నుగా తాము సైతం రంగంలోకి దిగుతామని అమెరికా హెచ్చరించటం పరిస్థితులు వికటిస్తున్నాయన్న సంకేతాలిస్తున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ నేరుగా తలపడటం ఇక లాంఛనం. ఒకపక్క తన కవ్వింపు చర్యలే ఇరాన్‌ను ప్రతీకారదాడికి పురిగొల్పాయని బట్టబయలైనా ఇరాన్ దాడిని వ్యతిరేకించలేదన్న కారణంతో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌ను 'అవాంఛిత వ్యక్తి'గా ప్రకటించి, తమ దేశంలో అడుగుపెట్టనీయబోమని నిషేధం విధించటం ఇజ్రాయెల్ తెంపరితనానికి నిదర్శనం. శరపరంపరగా వచ్చిపడుతున్న క్షిపణులను పూర్తిగా నిరోధించటం ఇజ్రాయెల్ గర్వంగా చెప్పుకునే రక్షణ ఛత్రం ఐరన్ డోమ్ వల్ల కూడా కాలేదంటే ఇరాన్ దాడి తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. ప్రాణనష్టం పెద్దగా లేకపోయినా భారీ భవనాలు నేలమట్టం కావటం, పౌరులు కకావికలై పరుగులు తీయటం, ప్రభుత్వాదేశాలతో పది లక్షలమంది ప్రజలు బంకర్లలో తలదాచుకోవటం ఇటీవలికాలంలో ఇదే మొదటిసారి. గాజాలో తన లక్ష్యం పూర్తిచేయగలిగానని భావిస్తున్న ఇజ్రాయెల్... రెండురోజుల క్రితం లెబనాన్‌పై పంజా విసరడం ప్రారంభించింది. హెజ్బొల్లా నేత నస్రల్లాను హతమార్చింది. ఆ సమయానికి ఆయనతో పాటున్న తమ రెవల్యూషనరీ గార్డ్స్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరుషాన్ సైతం ప్రాణాలు కోల్పోవటం ఇరాన్ జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అది తాజా దాడికి దిగింది. నిజానికి ఇరాన్‌ను ఏనాడూ ఇజ్రాయెల్ ప్రశాంతంగా ఉండనీయలేదు. అది అణ్వాయుధ దేశంగా మారవచ్చునన్న భీతితో గూఢచర్యం సాగిస్తూ పేరెన్నికగన్న శాస్త్రవేత్తలను... ప్రభుత్వంలో, సైన్యంలో కీలకపాత్ర పోషిస్తున్న వారిని హతమార్చటం ఇజ్రాయెల్ ఒక విధానంగా పెట్టుకుంది. మొన్న ఏప్రిల్‌లో సిరియాలోని డమాస్కస్‌లో ఇజ్రాయెల్ సాగించిన దాడిలో ఇరాన్‌కు చెందిన సైనిక నిపుణుడు, దౌత్యవేత్త మరణించారు. జూలైలో హెజ్బొల్లా నాయకుడు ఇస్మాయెల్ హనియేను ఇరాన్‌లో ఉండగా ఇజ్రాయెల్ హతమార్చింది. ఇలాంటి ఉదంతాలు జరిగిన ప్రతిసారీ డ్రోన్‌లతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగినా వాటివల్ల ఏనాడూ ఇజ్రాయెల్ పెద్దగా నష్టపోలేదు. ఇరాన్ దాడి అనంతరం అంతర్జాతీయ మార్కెట్‌లో బుధవారం ముడి చమురు ధర భగ్గున మండిన తీరు సమీప భవిష్యత్తులో ముంచుకురాబోతున్న ఆర్థిక సంక్షోభాన్ని సూచిస్తోంది. ఇజ్రా యెల్ దాదాపు ఏడాదికాలంగా అన్ని రకాల వినతులనూ బేఖాతరు చేసి గాజా, వెస్ట్‌బ్యాంక్‌లలో సాగిస్తున్న నరమేధం తొలుత పశ్చిమాసియానూ, ఆ తర్వాత ప్రపంచాన్నీ యుద్ధం అంచుల్లోకి నెడుతున్నదని విశ్లేషకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. నిరుడు అక్టోబర్ మొదటివారంలో ఇజ్రాయెల్ భూభాగంలోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి 1,200 మంది పౌరులను హతమార్చి, మరో 695 మందిని అపహరించుకుపోవటం ద్వారా హమాస్ దుస్సాహసానికి పాల్పడింది. ఇది ఉగ్రవాద చర్యగా ప్రకటించిన దేశాలు సైతం అనంతర ఇజ్రాయెల్ దాడులను అంగీకరించలేదు. ఐక్యరాజ్య సమితి ఖండించింది. అమెరికా కూడా గాజా నరమేధం విరమించుకోవాలని ఇజ్రాయెల్‌ను కోరిన మాట వాస్తవం. అలాగని అది ఏనాడూ ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరా ఆపలేదు. ఫలితంగా ఇంతవరకూ దాదాపు 45,000 మంది గాజా పౌరులు మరణించారని అంటున్నారు. ఒకసారంటూ యుద్ధం మొదలైతే దాని గమనం, ముగింపు ఎవరి చేతుల్లోనూ ఉండవు. దాని తోవ అది వెదుక్కుంటుంది. రెండో ప్రపంచ యుద్ధ పర్యవసానాలు చూశాక మళ్లీ ఆ ఉత్పాతం జరగనీయరాదని ప్రపంచ దేశాలు ప్రతినబూనాయి. ఎందుకంటే ఆ యుద్ధంలో అయిదున్నర కోట్ల మంది సాధారణ పౌరులు, మరో రెండున్నరకోట్లమంది సైనికులు మరణించారు. కోట్లాదిమంది క్షతగాత్రులయ్యారు. ఒక్క సోవియెట్ యూనియన్‌లోనే దాదాపు రెండున్నర కోట్లమంది మరణించారు. మరో 90 లక్షలమంది వరకూ వ్యాధుల బారినపడ్డారు. కానీ విస్తరణ కాంక్షతో తహతహలాడే అగ్రరాజ్యాలు తమ ట్కర్ఫీ జం వదులుకోలేదు. ఆ వెనువెంటనే తమకు అలవాటైన యుద్ధ క్రీడ ప్రారంభించాయి. వర్తమాన పరిణామాలు దాని పర్యవసానమే. న్యూయార్క్‌టైమ్స్ పరిశోధక పాత్రికేయురాలు అనీ జాకబ్‌సన్ యుద్ధం వల్ల మానవాళికి కలగబోయే హాని గురించి చెప్పిన అంశాలైనా అగ్రరాజ్యాల కళ్లు తెరిపించాలి. అణ్వాయుధ యుద్ధం కేవలం 72 నిమిషాల్లో భూగోళంపై 60 శాతం జనాభాను తుడిచిపెడుతుందని హెచ్చరించారామె. ఇజ్రాయెల్‌కు అమెరికా అండదండలున్నట్టే ఇరాన్‌కు రష్యా, చైనాల ఆశీస్సులున్నాయి. దానికి హమాస్, హిజ్బొల్లా గ్రూపులు, యెమెన్‌లోని హౌతీలు, ఇరాక్, సిరియాల్లోని షియా మిలిటెంటు సంస్థలూ మరింత దగ్గరవుతాయి. ఇజ్రాయెల్‌తో సాన్నిహిత్యం నెరపుతున్న ఈజిప్టు, జోర్డాన్‌లకూ, ఆ తోవనే వెళ్తున్న సౌదీ అరేబియాకూ సంకటస్థితి ఏర్పడుతుంది. ఈ వైరిపక్షాలన్నీ కొంత హెచ్చు తగ్గులతో ప్రపంచాన్ని సర్వనాశనం చేయగల మారణాయుధాలతో సంసిద్ధంగా ఉన్నాయి. అందుకే పాలస్తీనా ఆవిర్భావానికి సహకరించటం, దుందుడుకు విధానాలకు స్వస్తిపలకడం వంటి చర్యలే పశ్చిమాసియాకూ... మొత్తం ప్రపంచానికీ ప్రశాంతతనిస్తాయని ఇజ్రాయెల్ గుర్తించాలి. అమెరికా వివేకంతో మెలిగి సామరస్య ధోరణులకు తోడ్పాటునందించాలి.

# ఘనంగా వీరభద్రయ్య విగ్రహావిష్కరణ



రాయల్ జర్నలిజం,రాయచోటి,అక్టోబర్ 3:–రాయచోటి మాజీ మున్సిపల్ చైర్మన్ కీర్తిశేషులు వీరభద్రయ్య గారి నిలువెత్తు విగ్రహాన్ని రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తామని మున్సిపల్ సభా భవనానికి అతని పేరు పెడతామని ప్రతి మండలానికి వడ్డెర ఓబన్న పేరుతో వడ్డెర కాలనీ లు నిర్మించి పేదలైన ఓడ్డెరలకు ఇళ్ల నిర్మాణం చేపడతామని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటి మాజీ మున్సిపల్ చైర్మన్ కీర్తిశేషులు దేరంగుల వీరభద్రయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు మాధవరం గ్రామం వడ్డేపల్లి లో ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోబడిన కీర్తిశేషులు ధైర్యంగాల వీరభద్రయ్య జీవిత చరిత్ర రాజకీయ నాయకులకు ఆదర్శంగా ఉంటుందని ఎవరికీ హాని చేసే వ్యక్తి కాదని తన కుటుంబంలో పిల్లలను అందరినీ కూడా విద్యావంతులను చేసి సమాజ సేవకులుగా తయారు చేశారని ఆయన అన్నారు దేరంగుల వీరభద్రయ్యను మొట్టమొదటి చైర్మన్ చేసిన చరిత్ర కూడా తమ కుటుంబానిదేనని మంత్రి మండిపల్లి అన్నారు స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న పేరుతో ప్రతి మండలంలో వడ్డెర కాలనీలను కూడా ఏర్పాటుచేసి ఇల్లు లేని వడ్డరులందరికీ ఇళ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు వీరభద్రయ్య నిలువెత్తు విగ్రహాన్ని రాయచోటి మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని సభా భవనానికి వీరభద్ర పేరు నే పెడతామని మంత్రి అన్నారు. అనంతరం బెంగళూరుకు చెందిన వడ్డెర కుల గురువు ఇమ్మిడి సిద్ధ రామేశ్వర స్వామి మాట్లాడుతూ వడ్డెరల ఎస్టి సాధన కోసం భవిష్యత్తులో విజయవాడలో చేపట్టబోతున్న లక్షగర్జన సభ విజయవంతం కావడానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకరించాలని ముఖ్యమంత్రిని సభకు రప్పించాలని ఆయన కోరారు హింస లేని సమాజం ఏర్పడాలంటే వీరభద్రయ్య లాంటి రాజకీయ నాయకులు రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ సంస్కారవంతులుగా ఉన్నప్పుడే సమాజంలో అందరికీ గౌరవం దక్కుతుందని ఆయన అన్నారు మంత్రి మండిపల్లి తాను మంత్రిని అహం లేకుండా సాధారణ వ్యక్తి లాగా ఉండడం అభినందనీయమని సిద్దేశ్వర స్వామి అన్నారు. చైతన్య విద్యాసంస్థల ఏజీఎం దేరంగుల రమణయ్య మాట్లాడుతూ దేశంలో 29 రాష్ట్రాలు ఉండగా తెలుగు రాష్ట్రాలలో తప్ప అన్ని రాష్ట్రాలలో వడ్డెరలు ఎస్సీ ఎస్టీలు గా ఉన్నారని అందుకే రాజకీయ ప్రాతినిధ్యం మెజారిటీ రాష్ట్రాలలో ఒడ్డరులకున్నప్పటికీ తెలుగు రాష్ట్రాలలో మాత్రం ఒక్క వడ్డెర కూడా ఎమ్మెల్యే గాని ఎంపీ గాని కాలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్వాతంత్ర పోరాటంలో వడ్డెరలు ముందుండి బ్రిటీష్ వారి చేత నేరస్తులుగా ముద్ర వేసుకున్నారని కానీ వడ్డెరలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం అనేది బాధ కలిగించే విషయమని ఆయన అన్నారు కీర్తిశేషులు దేరంగుల వీరభద్రయ్య కుమారుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ వేలాదిమంది విద్యావంతులను తయారుచేసిన చరిత్ర తమ తండ్రికి ఉందని వందలాదిమంది ఇంజనీర్లు డాక్టర్లుగా తయారై దేశ సేవలో నిమగ్నమై ఉన్నారని ఈ ఘనత అంతా కూడా తమ దక్కుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఓ పి డి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్ బీసీ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి నాగ ముని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోటేశ్వరరావు విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్ ఉపాధ్యక్షులు చెల్లా రెడ్డయ్య కుంచపు రెడ్డయ్య బండల శీను నూలివీడు నాగేశ్వరరావు రాఘవ చిన్నప్ప రామకృష్ణ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ ఓ సి సి ఐ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు జయశంకర్ సర్పంచ్ వాసు రవి శంకర్ జీవానందం జడపాల రమణ ఎమ్మార్పీఎస్ నాయకులు రామంజులు పౌరహక్కుల సంఘం రెడ్డయ్య రజక సంఘం నాయకులు రమేష్ శ్రీనివాసులు కర్నూలు జిల్లా సుగుణమ్మ,కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తల సంజీవ రాయుడు, రాజంపేట కెవి రమణ,ఎస్ ఆర్ సీతారామ, బిజెపి శివప్రసాద్, లక్ష్మీకాంతయ్య,పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వివిధ మండలాల నుండి రెండు వేల మంది వరకు ప్రజలు హాజరయ్యారు.

# వైభవంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

- ప్రతి ఆలయంలోన పూజలు అందుకున్న దేవత మూర్తులు
- తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు

రామసముద్రం.అక్టోబర్ 3 రాయల్ జర్నలిజం.మండలంలో ప్రతి గ్రామంలోనూ దసరా సందర్భంగా విశేష పూజలు అందుకున్న గ్రామదేవతలు ప్రధానంగా గుంతల పేటలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.రామసముద్రం మండల కేంద్రంలో వాల్మీకి వీధిలో దసరా సందర్భంగా దుర్గామాతను కొలువ తీర్చి తొమ్మిదిలో రోజులపాటు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఆ వీధి మొత్తం విద్యుత్ దీపాలంకరణ చేసి ప్రత్యేక ముస్తాబు చేశారు.శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.దుర్గమ్మకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు, తిరుమల రెడ్ల పల్లి లోని మారెమ్మ ఆలయం నందు సీతారామస్వామి ఆలయం నందు గుంత యంబాడీ లో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు. ఊలపాడు,గంపనపల్లి,కొండూరు గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి గ్రామ దేవత అయిన గంగమ్మ అమ్మవారికి గురువారం మొదటి రోజు కావడంతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయాల వద్ద భక్తులు కిటకిటలాగారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు




అందజేసి ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రిపూట ఆలయాల వద్ద భజన కార్యక్రమాలు హరికథలు నిర్వహించారు.

# ప్రభుత్వాలు మారినా...ఆగని భూకబ్జాలు

- ప్రభుత్వాలు మారిన ఫలితం శూన్యం
- కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవిన్యూ..?
- రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా వీఆర్వోలు...?
- ప్రశ్నిస్తున్న వారిపై వేధింపులు ...?
- సెలవు దినాలలో ప్రభుత్వ భూములు మాయం...?
- పైసలు ఇవ్వకపోతే బోర్డు నాటుతాం అంటున్న వీఆర్ఏలు..?




రాయల్ జర్నలిజం, రామాపురం, అక్టోబర్ 3:–పాలకుల నిర్వాకం... అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్నాయి. రెవిన్యూ నిఘా వ్యవస్థ మామూళ్ల ముసుగులో నిర్వీర్యం కావడంతో ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలైన వాగులు, వంకలు, యదేచ్ఛగా ఆక్రమించి సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. రెవిన్యూ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం పై స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామం ఎంతో విలువైన ప్రభుత్వభూమి అక్రమార్కుల చెరలో చిక్కుకుంది. వివరాలలోకి వెళితే చిట్లూరు గ్రామం సర్వే నెంబర్ 1" యందు మొత్తం 6 ఎకరాల 23 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. ఇందులో నాలుగు ఎకరాల 50 సెంట్లు భూమి నందు ఏపీ మోడల్ స్కూల్ కు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. మిగిలిన భూమి మోడల్ స్కూల్ కు ముందు భాగమున ఒక ఎకరా 50 సెంట్లు కలదు. గతంలో ఈ భూమిని ప్రభుత్వ అవసర నిమిత్తం.... అక్కడ స్కూలు ఉన్నది కావున పార్కింగ్ మరియు పిల్లల అవసరాలు దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వ పార్కు మరియు పార్కింగ్ గత ప్రభుత్వంలో వైసిపి ఆక్రమించాలని చూసిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎవరికి పట్టాలు ఇవ్వద్దని స్థానిక రామాపురం ఎమ్మార్వో గారికి సూచించడం జరిగింది.సదరు భూమిని స్థానికంగా తెలుగుదేశం పార్టీ లీడర్ గా చలామణి అవుతున్న ఒక వ్యక్తి కబ్జా చేస్తున్నట్టు సమాచారం. గతంలో యంత్రాలతో చదును చేస్తున్న సమయం లో స్థానిక రెవిన్యూ వారు సెలవు దినాలలో పని చేసుకోవాలని సూచించి నట్టు సమాచారం. ప్రస్తుతం దసరా సెలవులు ఉన్నందున అక్కడ ఉన్న మోడల్ స్కూల్ సిబ్బంది లేకపోవడం వీరికి కలిసొచ్చే అంశం. అన్నమయ్య జిల్లా మరియు కడప జిల్లాను కలుపుతున్న టువంటి ఎన్ హెచ్ 40 జాతీయ రహదారికి అనుకుని ఉండడంతో ఎకరం విలువ 10 కోట్లు విలువ చేస్తుండడంతో స్థానిక తెలుగుదేశం నాయకునికి ఈ స్థలంపై కన్ను పడింది. గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సదరు భూమిని







రామాపురం ఎమ్మార్వో గారు సందర్శించి మందలించి వదిలేశారు. ప్రస్తుతం ఎమ్మార్వో గారు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అంతర్యం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. అక్కడ ప్రభుత్వ భూమి ఆయనచో స్కూల్ యాజమాన్యం కానీ రెవిన్యూ వారు కానీ హెచ్చరిక బోర్డు నాటకపోవడం గమనార్హం. అక్కడ జరుగుతున్నటువంటి కబ్జా వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నా స్థానిక విఆర్ఓ గారు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇంత జరుగుతున్నా పాలకులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఒకరి స్వలాభం కోసం కాకుండా అక్కడ ఉన్నటువంటి స్కూల్లో బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులు దృష్టిలో ఉంచుకొని ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# లింగాకర్షక బుట్టలు వాడడం వల్ల కాండంతొలుచు పురుగులను అరికట్టవచ్చు



చెన్నూరు, రాయల్ జర్నలిజం,అక్టోబర్, 3: రైతులు వరిలో లింగాకర్షక బుట్టలు వాడడం వల్ల కాండం తొలిచూపురుగుల ఉధృతిని అరికట్టవచ్చు నని మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని శివాలపల్లె, కొక్కరాయపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే శ్రీదేవి రైతులతో మాట్లాడుతూ, వరిలో లింగాకర్షక బుట్టలు పెట్టి కాండం తొలుచు పురుగు ఉద్రితిని అరికట్టవచ్చునని తెలిపారు. అలాగే మినుము పంట వేసే ముందు కిలో విత్తనానికి 30 గ్రాముల కార్బో సల్ఫాన్ 2.5 గ్రాములు థైరమ్ మందును కలిపి విత్తన శుద్ధి చేసుకోవడం వలన పురుగులు, తెగుళ్ల నుండి మొక్కను 25 నుండి 30 రోజుల కాపాడుకోవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా నువ్వుల పంట పండించేటప్పుడు సూపర్ ను దిక్కులో వేయుట వలన గింజల్లో నూనె శాతం పెరుగుతుందని ఆమె రైతులకు తెలియజేశారు. సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. అలాగే వ్యవసాయ అధికారులు సూచించిన ప్రకారం రైతులు వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సి ఇందిర, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# వై వి యు ఇన్చార్జి రిజిస్టర్ తప్పెట రాంప్రసాద్ రెడ్డిని కలిసిన నాన్ టీచింగ్ ఉద్యోగులు



కడప, అక్టోబర్,3: యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్టర్ గా తప్పెట రామ ప్రసాద్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టడంతో నాన్ టీచింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు మల్లం రాజశేఖర్ రెడ్డి తన తోటి నాన్ టీచింగ్ ఉద్యోగులు రామ ప్రసాద్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి బొకేతో సత్కరించారు. తిరుమల వెంకటేశ్వర స్వామి కళ్యాణం లడ్డూలను పట్టుబట్టలను రామ ప్రసాద్ రెడ్డికి సమర్పించారు. కొత్తగా నియామకం అయినా రిజిస్టర్ రాంప్రసాద్ రెడ్డికి నాన్ టీచింగ్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సిబ్బంది శివ. పరమేశ్వర్ రెడ్డి. రవి. ఆంజనేయులు. రమణారెడ్డి. కులయప్ప. హరికృష్ణ. శివ ప్రసాద్ అశోక రెడ్డి. సుబ్బరాయుడు అనేకమంది ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యారంగానికే వన్నెతెచ్చిన ఆదర్శమూర్తి రఘునాథరెడ్డి

## శ్రద్ధాంజలి ఘటించిన గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం,సంబేపల్లి,అక్టోబర్ 3:–విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓ రఘునాథరెడ్డి విద్యారంగానికే వన్నె తెచ్చిన ఆదర్శమూర్తి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వీరబల్లె మండలం వంగిమల్ల గ్రామం పొలిమేరపల్లెలో గురువారం రఘునాథరెడ్డి దశదిన ఖర్మ ఖాండలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా ఎంతో అభివృద్ధి పరిచారని,ఉత్తమ ఫలితాల సాధనకు చేసిన కృషి అమోఘమన్నారు.సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు.విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్రవేసుకుని ఆదర్శంగా నిలిచారన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి,సర్పంచ్ వెంకటరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి మురళీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి, రాయచోటి, రాజంపేట నియోజక వర్గాల వ్యాప్తంగా ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రత్యేక గ్రామ సభను జయప్రదం చేయండి

రాయల్ జర్నలిజం, సంబేపల్లి, అక్టోబర్ 3:–స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శుక్రవారం అక్టోబర్ 4వ తారీఖున నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ సభను జయప్రదం చేయాలని ఎంపీడీవో కోరారు. ప్రజా ప్రణాళిక ఉద్యమం 2024–25 సబ్ కి యోజన,సబ్ కా వికాస్,మరియు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ప్రత్యేక గ్రామ సభను జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ మరియు మండల ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. మండల పరిషత్ పరిధిలోని కార్యదర్శులు, పంచాయతీ పరిస్థితులు, గ్రామ సమస్యలు ,గ్రామాల అభివృద్ధి ,పక్కా ప్రణాళికతో హాజరు కావాలన్నారు.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు "మొబైల్ రికవరీ మేళా"



రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 3: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 2023 సెప్టెంబర్ నుండి సెప్టెంబర్ 2024వ నెల వరకు సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారి మొబైల్స్ ను అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.వి.సత్యనారాయణ మరియు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ యం.మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ సిబ్బంది సంయుక్తంగా ఆరవసారి 252 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు, వాటి యొక్క విలువ 40 లక్షల రూపాయలు.అన్నమయ్య జిల్లా పోలీసులు ఆరవ విడతలో రికవరీ చేసిన 252( రూ.40 లక్షల విలువగల) మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ . మొబైల్స్ రికవరీ చేసిన సైబర్ క్రైమ్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్.పి . ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు.జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం 1026 మొబైల్ ఫోన్లను (వాటి విలువ రూ.1 కోటి 96 లక్షలు) పోగొట్టుకున్న ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి భాధితులకు అందజేశాం. మొదటి విడత లో 109 మొబైల్ ఫోన్లు (23 లక్షలు), రెండవ విడతలో 130 మొబైల్ ఫోన్లు (26 లక్షలు), మూడవ విడత లో 165 మొబైల్ ఫోన్లు (33 లక్షలు), నాలుగవ విడతలో 170 మొబైల్ ఫోన్లు(30 లక్షలు. ) ఐదవ విడతలో 200 మొబైల్ ఫోన్లు (44 లక్షలు) ఆరవ విడత లో 252 మొబైల్ ఫోన్లు ( 40లక్షలు).మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీస్ LMTS వాట్సాప్ నెంబర్ 8688830012 కుహాయ్ అని మెసేజ్ చేసిన వెంటనే మీరు ఒక గూగుల్ లింకు ని రిసీవ్ చేసుకుంటారు. ఆ లింకును క్లిక్ చేసి మీ యొక్క వివరములు మరియు మీ మొబైలు యొక్క IMEI నంబర్ లు మొదలగు వివరములను తెలియపరుస్తూ ఆ మొబైలును కొన్న బిల్ పేపర్, లేదా మొబైలు బాక్స్ ను మీరు అప్లోడు చేసి సబ్మిట్ చేయవలయును. లేదా CEIR https://www.ceir.gov.in/Home/index.jsp లింకును నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్ఐఆర్ కట్టకుండా, పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేశాం.. జిల్లా పోలీసులకు పోయిన మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నాం.మొబైల్స్ ను రికవరీ చేసి స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేయడంలో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గారు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ రెడ్డి గారు, సైబర్ క్రైమ్ టీం మెంబర్స్ %ఎజ%-2066 బి.నరసింహ నాయక్ ,%ఎజ%-159 ఎ. రవి శేఖర్, PC-1498 ఎస్. అబ్దుల్ సాహుల్ , %బ్రాజ% 2180 జె. రాధ, PC-1643 ఎస్. ఫామిన్ అరాస్ , %ూ=ాజ%-3583 కె. ఇలియాజ్, %ాజ%-1822 ఎస్.దేవేంద్ర లను జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యా సాగర్ నాయుడు ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.దసరా నవరాత్రులు మొదలైన సందర్భంగా..జిల్లా ఎస్పీ శ్రీ వి విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో దసరా పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను దేవాలయాల దగ్గర నిఘా ఉంచామని, గత వినాయక చవితి ఉత్సవాలలో గొడవలు చేసిన వారిని అరెస్ట్ చేశామని, ఈ దసరా నవరాత్రులలో ఎవరైనా ఎక్కడైనా అల్లర్లకు పాల్పడితే, అశ్లీల నృత్యాలు చేస్తూ.. డిజె సౌండ్ ల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగితే కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామని, దసరా సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్లే వారు, స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇచ్చిన ఎడల %ాఎమీా% కెమెరా ద్వారా పోలీసు పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచుతామన్నారు ప్రజలు అందరూ పోలీసు వారు ఇచ్చే సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.

# చెన్నూరులో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు





చెన్నూరు, రాయల్ జర్నలిజం అక్టోబర్,3 : చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద అర్ధరాత్రి బాణాసంచా పేలుస్తూ ఉత్సవాలకు స్వాగతం పలికారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు గణపతి పూజ కలశ స్థాపన అమ్మవారికి అభిషే పూజలు కుంకుమార్చన పూజారులు నిర్వహించారు. సాయంత్రం ఆరున్నర గంటల నుంచి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. అలంకార ఉభయ దాతలు తీసుకువచ్చిన తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అందించారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వారి నివాసం నుంచి భాజా భజంత్రీలతో అమ్మవారికి పసుపు కుంకుమ పూజ ద్రవ్యాలు సుగంధ పరిమళ ద్రవ్యాలతో నవగంగా తీర్థాలతో అనేకమంది ఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులు కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు తీసుకువెళ్లారు. పూజలు అనంతరం అక్కడ నుంచి వాసవి మాత కలశాలతో దంపతులు చేతులు మీదుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు అమ్మవారికి దీక్ష బంధన అలంకారం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెన్నూరు సిఐ పురుషోత్తం రాజు పోలీస్ బందోబస్తును నియమించారు.

# ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), సెప్టెంబర్ 3:వాల్మీకిపురం మండలం గండబోయినపల్లిలో వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన మొదటి రోజు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. శాసనసభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆలయానికి చేరుకోగానే, ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాలు గురించి ఆలయ కమిటీతో చర్చలు జరిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది దసరా ఉత్సవాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా నిర్వాహకులు సత్యనారాయణరెడ్డి నిర్వహిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కోరిన కోర్కెలు తీర్చు కొంగు బంగారం శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రారంభోత్సవం భక్తులకి ఆధ్యాత్మిక పరవశం కలిగిస్తూ, గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇంకా పై కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు తెలుగుదేశం ప్రముఖ నాయకులు కంభం నిరంజన్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్ర కుమార్ రెడ్డి, గండబోయినపల్లి సర్పంచ్ గుర్రప్ప, చింతపర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు శేషాద్రి రెడ్డి, ఎంపీడీవో మనోహర్ రాజు, స్థానిక సచివాలయ సిబ్బంది, స్థానిక భక్తులు భారీగా పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్ల కు 15 వ ఆర్థిక సంఘం నిధుల్లో జీతాలివ్వాలి



రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 3: రాయచోటి లోని స్థానిక సీఐటీయూ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ల కు జిల్లా లో 5 నుండి 20 నెలల కు పైగా వేతనబకాయిలుంటే నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించి న నిధుల్లో హరిత రాయబారులకు 50% వేతనాలకు ఇవ్వవలసి ఉండగా జిల్లా పంచాయతీ అధికారులు ఇవ్వకుండా జాప్యం చేయడం తగ దన్నారు. కాటిమాయ కుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున ను జీతా లడిగిన వర్కర్లను బూతులు తిడుతున్నారు పని మానెయ్యండి నన్ను అడగొద్దు ఎం పని చేస్తున్నారు అంటూ చిందులేశారని తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ కార్యదర్శి అనేక సార్లు ఫోన్ చేసినా స్పదించలేదని, కార్మికులు దళితులు పేదవారు కావడం తో బెదిరిస్తున్నారని తెలిపారు. కాటిమాయకుంట కు గత రెండు సంవత్సరాలనుండి విడుదల చేసిన నిధులు మీద విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్మికుల. పట్ల అసభ్యంగా ప్రవర్తన చూపిన మల్లి కార్జున మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆయన పై రెండు సంవత్సరాలనుండి చేసిన పనికి వేతనాలు రాక అప్పులు చేసి తీవ్ర ఇక్కట్ల లో ఉన్ననూ ప్రజరోగ్యం కొరకు చిత్తశుద్ధి తో స్వచ్ఛత సే హే పని చేస్తున్న గ్రామ పంచాయతీ, గ్రీన్ అంబాసిడర్ ల శ్రమ అభినందనీయం అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్కడ అక్కడ జిల్లా లో కార్మికుల కు సన్మానాలు చేశారని అయితే వీరికి ప్రధానంగా పెండింగ్ బకాయిలు విడుదల చేయడంతో పాటు పెరిగిన ధరలకనుగుణం గాకనీస వేతనం 26 వేల వేతనం ఇవ్వా లన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు పక్క దారి పట్టే ప్రమాదమున్నదని జిల్లా కలెక్టర్ పంచాయి తీ విభాగం మీద జోక్యం చేసుకుని కార్మికుల వేతనాల మీద దృష్టి సారించాలని కోరారు. ట్రాక్టర్ డ్రైవర్ లకు కేవలం 6 వేలు ఇవ్వడం దారుణమని కనీస వేతనం అమలు చేయాలన్నారు. లేని పక్షాన సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

# రవాణా వ్యవస్థలో ప్రయాణికులకు మెరుగైన సేవలు


***నూతన బస్సులను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి***



రాయల్ జర్నలిజం,రాయచోటి, అక్టోబర్ 3:రవాణా వ్యవస్థలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నందు 9 నూతన బస్సులను ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల కోసం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నూతన బస్సులు కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరుగుతుం దన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవల అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా మరిన్ని నూతన ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికు లకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా రాయచోటి నుంచి విజయవా డకు, మదనపల్లి నుంచి విజయవా డకు సూపర్ లగ్జరీ బస్సు, రాయచోటి నుంచి తిరుమలకు డైరెక్టుగా రెండు సప్తగిరి ఎక్స్ప్రెస్లను, పీలేరు నుంచి తిరుపతికి మూడు బస్సులుఅందులో ఒకటి ఆర్డినరీ రెండు ఎక్స్ప్రెస్ బస్సులు, రాయచోటి నుంచి వేంపల్లి కు ఒక ఎక్స్ప్రెస్ మొత్తం తొమ్మిది నూతన బస్సులను మంత్రివర్యులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రాయచోటి బస్టాండ్ నుంచి ఎస్ఎన్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# ఉప్పరపల్లిలో వైభవంగా ప్రారంభమైన దసరావేడుకలు

***దసరా వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేత పుత్త బాబు కుటుంబ సభ్యులు***



సిద్ధవటం రాయల్ జర్నలిజం అక్టోబర్ 3: సిద్ధవటం మండలం ఉప్పరపల్లి లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు త్రిపుర సుందరి దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు పి ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్త బాబు ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా పి ఆర్ బి హ్యాండ్లూమ్స్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్త బాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో జరిగే వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉండాలని సకాలంలో వర్షాలు పడి ప్రతి రైతు కుటుంబం సిరి సంపదలతో ఉండాలని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా వేడుకలు అనంతరం చివరి రోజు అమ్మవారిని బాజా భజంత్రీలతో ప్రత్యేక కోలాటాల మధ్యగ్రామోత్సవముగా అమ్మవారిని తీసుకెళ్లి గంగమ్మ ఒడిలో నిమజ్జన కార్యక్రమం చేస్తామని ఆయన అన్నారు రాష్ట్రంలో ఉన్న మా కూటమి ప్రభుత్వం తీసుకుపోయే సంక్షేమ పథకాల్లో దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్నారని ఆయన చేసే ప్రతి పనిలో కనకదుర్గమ్మ అమ్మవారు అనుగ్రహం తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు వరద బీభత్యంలో అతలాకుతలమైన గ్రామాల బాధితుల కుటుంబాలకు ఒక పెద్దన్నగా వారికి భరోసా ఇచ్చి పూర్తిగా వరదల నుండి ఆయా గ్రామాలు యధాస్థానం లో కోలుకున్నంత వరకు వయసు పైబడిన కూడా వారికి అండగా నిలబడినాడు అంటే అమ్మవారి కృప చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం లేదని ఆయన అన్నారు మా రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు వరద బాధితుల కుటుంబాలకు ఆదుకోవడానికి స్వచ్ఛందంగా కొన్ని వేల కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి సహాయం ఇచ్చారంటే అది మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ఇచ్చారని ఆయన అన్నారు ఇటు సంక్షేమ పథకాల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరిచేందుకు అన్ని ఏర్పాట్లు తీసుకుంటున్నారని ఆయన అన్నారు మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసే పనిలో అమ్మవారు అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్"

***నియోజకవర్గంలో నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి***

***రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి***



రాయల్ జర్నలిజం చిన్నమండెం, సెప్టెంబర్ 3:-జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్బర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లె లోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.జిల్లాలోని ప్రజలు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన గ్రామాలలో బోర్లు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో జిల్లాలోని ప్రజల సమస్యలు పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు తరలిన వడ్డేరులు



రాయల్ జర్నలిజం, రాయచోటి,అక్టోబర్ 3:విశ్రాంత ప్రిన్సిపాల్ రాయచోటి మొట్ట మొదటి మున్సిపల్ ఛైర్మెన్ వీరభద్రయ్య విగ్రహ ఆవిష్కరణ కు మండల వడ్డెర సంఘం నాయకులు భారీగా తరలి వెళ్ళారు.గురువారం మాధవరం గ్రామం వద్దేపల్లెలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి వడ్డెర కుల గురువు సిద్ది రామేశ్వర స్వామి(చిత్తదుర్గ పీఠాధిపతి కర్ణాటక) చేతుల మీదుగా వీరభద్రయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పలు గ్రామాల వడ్డెర సంఘం నాయకులు హాజరై వీరభద్రయ్య కుమారుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ ను కలిసి విగ్రహ ఆవిష్కరణ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు నాగేశ్వర రావు,బండల శ్రీనివాసులు,వీర రాఘవులు, జగన్నాధం,బాలాజీ, ఆంజనేయులు,వీరాంజనేయులు, టీచర్ దేరింగ్ల రామేశ్వర, పద్మనాభయ్య,అశోక్,తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభలో అవమానం



రాయల్ జర్నలిజం, సంబేపల్లి, అక్టోబర్ 3:-సంబేపల్లి మండలంలోని అడవికమ్మపల్లి లో గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభ ను స్థానిక గ్రామానికి చేందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు స్థానికంగా వున్న పాఠశాలలో నిర్వహించారు. ఒక గ్రామ తెలుగుదేశం నాయకుడు ఎటువంటి పదవిలేక పోయిన గ్రామ సభను నిర్వహిస్తే శెట్టిపల్లి, పెద్దబిడికి రెండు గ్రామాలకు చేందిన పంచాయతి సెక్రటరీ అశు నాయక్ ను క్రింద కుర్చోబేట్టి గ్రామసభ నిర్వహించడం విడ్డూరం. మనస్థాపానికి గురైన పంచాయతీ సెక్రెటరీ. ఈ వ్యవహారంపై ప్రజలు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సబ్సిడీ ఉలవలు పంపిణీ : ఏవో మోహన్ కుమార్



రామసముద్రం అక్టోబర్ 3 రాయల్ జర్నలిజం. రైతు సేవా కేంద్రం నందు ప్రభుత్వ సబ్సిడీ ఉలవలను ఏ వో మోహన్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం నందు ఆన్లైన్ నమోదు చేసుకున్న రైతులు ఉలవలను తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మధు,ప్రీతం కళావతి,హరిబాబు,సురేష్ రైతులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## అన్నమయ్య జిల్లాలో పాల ఉత్పత్తి పెంచాలి: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం చిన్నమండెం, సెప్టెంబర్ 3:-రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం మరియు లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా వారికి అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులందరూ వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం కూడా పాటించాలన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కానప్పుడు వర్షాలు సరిగా పడనప్పుడు రైతుల కుటుంబాలు చితికి పోకుండా పాడి పశువుల పెంపకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామీణ యువతీ యువకులకు మరియు నిరుద్యోగులకు పాడి పరిశ్రమ చక్కటి ఉపాధి అందిస్తోందన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు వాడికి సంబంధించిన రుణాలు సబ్సిడీలు తెలియజేస్తూ ఎక్కువమంది పాడి రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సబ్సిడీ రుణాలు తదితర వివరాలను పాడి రైతులకు తెలియజేయాలని మంత్రి పశుసంవర్ధక శాఖ అధికారులకు. సూచించారు. అనంతరం లేక దూడల కృత్రిమ గర్భం ద్వారా పుట్టినటువంటి సంకరజాతి దూడల ప్రదర్శనను మంత్రి తిలకించి బహుమతి పొందిన దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి దూడకు కన్సిలేషన్ బహుమతులు అందజేయడంజరిగింది. బోరెడ్డిగారిపల్లెలో ప్రతిరోజు ఉదయం 300 లీటర్లు సాయంత్రం 300 లీటర్లు పాల సేకరణ జరుగుతోందని దీన్ని మరింత పెంచి రైతుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని మంత్రి పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రివర్యులు గోపూజ చేసి ప్రారంభించారు.



## నిద్ర గట్టలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అమరాపురం రాయల్ జర్నలిజం అక్టోబర్ 03: మండల పరిధిలోని కే.శివరం, నిద్ర గట్ట గ్రామపంచాయతీ నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల వారితో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖలు అధికారులు హాజరై వారి వారి శాఖల యందు జరుగుతున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి వేణుగోపాల్ నాయక్, పశుసంవర్ధకశాఖ నుంచి జ్యోత్స్న, రైతు సేవ కేంద్రాల అధికారులు వీణ , శంకర్ గౌడ్ గ్రామ సర్పంచ్ మంజుల చిత్తన్న, రాధా లోకేషు, పంచాయతీ కన్వీనర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హెూట్టే బెట్ట గ్రామ సభలో పాల్గొన్న: వి ఎం పాండురంగప్ప



మడకశిర రాయల్ జర్నలిజం అక్టోబర్ 03: మడకశిర నియోజకవర్గం రోల్ల మండల పరిధిలోని హెూట్టే బెట్ట గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ ఏపీవో ఓబులప్ప అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కుంచితిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వి ఎం పాండురంగప్ప మరియు మండల కన్వీనర్ దాసిరెడ్డి హాజరయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలో చిన్న సన్న కారు రైతులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పండ్లతోట పెంపకం మరియు అవిన్యూ ప్లాంటేషన్, పశువుల షెడ్డు నిర్మాణం, ఉపాధి కూలీలకు 100 రోజులు పని కల్పించడం, పనిచేసిన కూలీలకు ప్రతి వారానికి సక్రమంగా పేమెంట్ చేయడం వంటి కార్యక్రమాలు మన ప్రభుత్వంలో కొనసాగించడం హర్షించదగ్గ విషయమని వియం పాండురంగప్ప పేర్కొన్నారు. ప్రజలు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జే కే ఈరన్న ఆనంద్ రవి భరత్ పంచాయితీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎం జిఎన్ఆర్ఈజీఎస్ పథకాలు సద్వినియోగం చేసుకోండి: ఏపీవో జగదీష్



అమరాపురం రాయల్ జర్నలిజం అక్టోబర్ 03: మండల పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ ఏపీవో జగదీష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయితీ సర్పంచ్ తిప్పేస్వామి మరియు మాజీ సర్పంచ్ సదానంద కుమారస్వామి హాజరయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలో చిన్న సన్న కారు రైతులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పండ్లతోట పెంపకం మరియు అవిన్యూ ప్లాంటేషన్, పశువుల షెడ్డు నిర్మాణం, ఉపాధి కూలీలకు 100 రోజులు పని కల్పించడం, పనిచేసిన కూలీలకు ప్రతి వారానికి సక్రమంగా పేమెంట్ చేయడం వంటి కార్యక్రమాలు మన ప్రభుత్వంలో కొనసాగించడం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ తిప్పే స్వామి పేర్కొన్నారు. ప్రజలు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి నాగముని, పంచాయితీ కార్యదర్శి నరేష్, ఎంపీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయితీ సచివాలయ సిబ్బంది, పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం అక్టోబర్3: లక్కీరెడ్డిపల్లి మండలం.. మద్దిరేవుల గ్రామంలోపొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రైతుల పొలం దగ్గరికి వెళ్లి పంట పొలాలను పరిశీలించి అందులో రైతులకు మెలకువలు చెప్పి అధిక దిగుబడి కోసం సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది వ్యవసాయ అధికారి రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి ప్రధాన కార్యదర్శి, ముమ్మడి రెడ్డి బాబు రెడ్డి , ముమ్మడి రెడ్డి రవికుమార్ రెడ్డి, తుమ్మల చంద్రమ్మ (సర్పంచ్), తుమ్మల రాధాకృష్ణ, ఆంజనేయులు( ఫీల్డ్ అసిస్టెంట్ ), జయరాజు, తుమ్మల శ్రీధర్, ఖాదర్ వలీ, రవిరాజు, చంద్రయ్య, కిరెడ్డుల సుబ్బరాయుడు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.


## ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలలో లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం రాయచోటి, అక్టోబర్ 3:ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ళ నిర్మాణాలలో లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. డిసెంబర్ 31 నాటికి పూర్తవబోయే మరో వంద రోజుల పాలనపై హౌసింగ్ విభాగంలో పూర్తి చేయాల్సిన ఇళ్లపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలన్నారు. సిమెంటు, స్టీలు, ఇసుక, తదితర అవసరాలలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని త్వరగా పరిష్కరించుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 78,221 ఇళ్లకు గాను 44% పూర్తయ్యాయని మిగతా వాటిపై దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో లబ్ధిదారుల గుర్తింపు 65% పూర్తయిందని మిగతా 35% వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు మిగతా శాఖలతో సమన్వయం చేసుకొని బిళ్ళ నిర్మాణంలో పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ మరియు మండల ప్రత్యేక అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్షించి పురోగతిని తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ



రామసముద్రం.అక్టోబర్ 3 రాయల్ జర్నలిజం. మండలంలో సరిహద్దు చెక్పోస్టులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆంధ్ర కర్ణాటక సరిహద్దుల్లో చెక్ పోస్టను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మండలంలోని కొత్తూరు అనపల్లిలో పోలీసు చెకోపోస్టును ఏర్పాటు చేశారు. రామసముద్రం ఎస్సై సి.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మద్యం, డబ్బు ఇతర విలువైన వస్తువులు, మాదక ద్రవ్యాలు అక్రమంగా తరలించకుండా ఆరుగురు పోలీస్ సిబ్బంది ముమ్మరంగా వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్నారు.

# ఇజ్రాయెల్ కమాండో ప్రధాని బీబీ..!

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ కోసం అతడి సోదరుడు చేసిన ప్రాణత్యాగం ప్రపంచాన్ని నివ్వెరపర్చింది. సైనికుడిగా సోదరుడి బాటలో నడిచి.పలుమార్లు యుద్ధాల్లో గాయపడ్డాడు. అనంతరం దేశాన్ని నడిపేందుకు రాజకీయాల్లోకి వచ్చాడు. పశ్చిమాసియాలో తమ దేశాన్ని అజేయశక్తిగా నిలిపేందుకు ఏడాదిగా పోరాడుతున్నాడు. అతడే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు. అందరూ ముద్దుగా బీబీ అని పిలుచుకొంటారు. సైనికుడు.. దౌత్యవేత్త.. రాజకీయ నాయకుడు ఏ పాత్రలో ఉన్నా నెతన్యాహు ఇజ్రాయెల్‌పై తనదైన ముద్ర వేసుకొన్నాడు. అతివేగంగా అధికార పీఠానికి చేరువయ్యాడు. తన సోదరుడి మరణం ప్రభావమో.. ఏమోగానీ.. సంప్రదాయవాది నాయకుడిగా దేశంపై బలమైన ముద్ర వేశాడు. నెతన్యాహు తల్లి ట్జిలా సెగల్, తండ్రి బెంజిన్ మిలైకోవిస్కీ. కానీ, అతడు పోలాండ్ నుంచి ఇజ్రాయెల్‌కు వలసవచ్చాక ఇంటి పేరును మిలైకోవిస్కీ నుంచి నెతన్యాహుగా మార్చుకొన్నాడు. అంటే.. 'దేవుడు ప్రసాదించిన' అని అర్థం. 1949లో ఇజ్రాయెల్‌లో బెంజమన్ నెతన్యాహు రెండో సంతానంగా జన్మించాడు. కానీ, అతడి తండ్రికి అమెరికాలో ప్రొఫెసర్ ఉద్యోగం రావడంతో కుటుంబం మొత్తం పెన్సిల్వేనియాకు వలస వెళ్లింది. నెతన్యాహు స్కూల్ విద్యాభ్యాసం మొత్తం అక్కడే జరిగింది.

### కమాండోగా సాహసపూరిత ఆపరేషన్లు

సైనికులుగా నెతన్యాహు కుటుంబం ఆ దేశ చరిత్రలో నిలిచిపోయే ఆపరేషన్లలో పాల్గొంది. 1967లో ఇజ్రాయెల్‌కు వచ్చిన బెంజమన్ నెతన్యాహు సైన్యంలోని అత్యున్నతదళమైన 'సైరెట్ మత్కల్'లో సభ్యుడిగా చేరాడు. 1972లో ఓ హైజాక్ విమానాన్ని రక్షించడంలో నెతన్యాహు పాత్ర కూడా ఉంది. 1973 యామ్‌కీప్పూర్ వార్‌లో కూడా కెప్టెన్ హెూదాలో పోరాడాడు.

### సోదరుడి సాహసంతో పెరిగిన ఇమేజ్..

ఇక నెతన్యాహు సోదరుడు యోనాథన్ నేతృత్వం వహించిన 'ఆపరేషన్ థండర్‌బోల్ట్'తో ప్రపంచం నివ్వెరపోయింది. నాడు ఉగాండా అధినేత ఈదీఆమిన్ కనుసన్నల్లో బంధించి ఫ్రాన్స్ విమానం నుంచి ప్రజలను కాపాడుకొచ్చారు. అదీ ఆ దేశ రాజధానికి అర్ధరాత్రి వెళ్లి మరీ. ఈ ఆపరేషన్‌లో జోనాథన్ ఒక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో నెతన్యాహు కుటుంబం పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. నేషనల్ హీరో అయిపోయాడు. ఈ ఇమేజ్ బెంజమన్‌కు భవిష్యత్తులో చాలా ఉపయోగపడింది. ఆ తర్వాత ఈ ఆపరేషన్‌కు యోనాథన్ పేరు పెట్టారు. ఆ తర్వాత ఉగ్రవాదంపై పోరాడేలా అన్న పేరిట జోనాథన్ ఇన్‌స్టిట్యూట్‌ను బెంజమన్ ఏర్పాటుచేశాడు.

### విదేశాంగ శాఖలో అనుభవం..

నెతన్యాహు బాల్యం అమెరికాలో జరిగింది. ఇక ఉద్యోగ జీవితంలో కూడా కీలక దశలో అక్కడే పనిచేశాడు. 1982లో ఆయన్ను ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌గా నియమించారు. అనంతరం 1984లో ఐరాసలో ఇజ్రాయెల్ దౌత్యవేత్తగా పనిచేశారు. అదే సమయంలో ఆయన ఫ్రెడ్ ట్రంప్‌తో స్నేహం ఏర్పడింది. ప్రస్తుత అమెరికా అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తండ్రి ఈయన. అమెరికాలోని హైప్రొఫైల్ వ్యక్తులు నెతన్యాహు మిత్రులే. 1988లో ఇజ్రాయెల్ విదేశాంగశాఖ సహాయ మంత్రిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టాడు. 1991-92 మధ్య డిప్యూటీ పీఎంగా కూడా పనిచేశారు. 1993 నాటికి సంప్రదాయ లికుడ్ పార్టీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యాడు. ఇజ్రాయెల్-పీఎల్‌వో శాంతి ఒప్పందంలో కీలక పాత్ర పోషించి దేశం దృష్టిని ఆకర్షించాడు.

### యువ ప్రధానిగా..

ఆ తర్వాత 1996లో జరిగిన ఎన్నికల్లో పార్టీని విజేతగా నిలిపి ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఇజ్రాయెల్ ఏర్పడ్డాక జన్మించి.. అధికారం చేపట్టిన తొలి ప్రధానిగా రికార్డు సృష్టించారు. 1997లో



వెస్ట్‌బ్యాంక్ పట్టణం హిబ్రోన్ నుంచి దళాల ఉపసంహరణకు అంగీకరించారు. కానీ, ఇది సొంత ప్రభుత్వంలో లుకలుకలకు కారణమైంది. ఆ తర్వాత పాలస్తీనా భూముల్లో యూదు సెటిల్మెంట్ల ఏర్పాటు అంశం వివాదాస్పదమైంది. వరుసగా ఆందోళనలు.. బాంబింగ్‌లు చోటుచేసుకొన్నాయి. నాటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ సమక్షంలో నెతన్యాహు, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్‌ల మధ్య చర్చలు జరిగి వైరివర్ మెమోరాండం కుదిరింది. దీంతో వెస్ట్‌బ్యాంక్‌లో 40శాతం పాలస్తీనా పాలనలోకి వెళతాయి. దీనిపై ఇజ్రాయెల్‌లో అతివాదులు నెతన్యాహు ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

### ఇజ్రాయెల్‌లో పడిలేచిన రాజకీయ తరంగం

1998లో పార్లమెంట్ రద్దై ఎన్నికలు జరిగాయి. తర్వాత ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. దీంతో ఎహూద్ బరాక్ నేతృత్వంలోని లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. లికుడ్ పార్టీ అధినేత పదవి కూడా కోల్పోయాడు. 2001లో లికుడ్ పార్టీ అధికారం చేపట్టడంతో ఏరియల్ షరాన్ ప్రభుత్వంలో 2005 వరకు కీలకమైన విదేశాంగ, ఆర్థికశాఖల మంత్రిగా నెతన్యాహు పనిచేశారు. అనంతరం షరాన్ పార్టీ నుంచి బయటకు వెళ్లిపోవడంతో.. నెతన్యాహు లికుడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత ఎన్నికల్లో పార్టీ కేవలం 12 సీట్లు మాత్రమే గెలుచుకొంది. దీంతో ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో సీట్ల సంఖ్యను పెంచుకొని సంకీర్ణ ప్రభుత్వానికి అధినేతగా నెతన్యాహు ఎంపికయ్యారు. 2021 వరకు ఆయన ఏకధాటిగా పుష్కర కాలం పాలించారు. ఆ తర్వాత ఏడాదిన్నర పాటు అధికారానికి దూరమైనా తిరిగి డిసెంబర్ 2022లో దేశ పగ్గాలు చేపట్టారు. గతేడాది 'అక్టోబర్ 7'న దాడి చోటుచేసుకోవడంతో నెతన్యాహు ప్రభుత్వం పెనుసవాళ్లను ఎదుర్కొంది. దీంతో ఏళ్లతరబడి ఇజ్రాయెల్‌కు తలనొప్పిగా మారిన హమాస్‌ను చావుదెబ్బ తీసి ఇజ్రాయెల్ ఐరన్‌మ్యాన్ ఇమేజ్‌ను సొంతం చేసుకొన్నారు. ఇక తాజాగా హెజ్‌బొల్లా కేడర్‌ను రోజుల్లో ధ్వంసం చేయడంతో నెతన్యాహు తిరుగులేని నేతగా ఎదిగారు.

### పాలస్తీనా-ఇజ్రాయెల్ సంబంధాలు

1990ల్లో మొదలైన ఇజ్రాయెల్-పాలస్తీనా శాంతి ప్రక్రియ నెతన్యాహు హయాంలో కుప్పకూలినట్లు ఆరోపణలున్నాయి. వెస్ట్‌బ్యాంక్‌లోకి ఇజ్రాయెల్ చొచ్చుకెళ్లడానికి నెతన్యాహు నిర్ణయాలే కారణమనే ప్రచారం ఉంది. తాజాగా గాజా యుద్ధంలో పాలస్తీనా అథారిటీ పాత్రను ఆయన అంగీకరించడం లేదని విమర్శలున్నాయి. వెస్ట్‌బ్యాంక్‌లోని జెనిన్ పట్టణంపై తరచూ దాడులు చేయడం పాలస్తీనా సంస్థలకు ఆగ్రహం తెప్పిస్తోంది. అంతేకాదు.. ఆ ప్రాంతంలో వలసలను ప్రోత్సహిస్తున్నారనే పేరు నెతన్యాహుకు ఉంది.

### బీబీపై ఆరోపణలు..

మిలియనీర్ మిత్రుల నుంచి నగలు, ఇతర ఖరీదైన గిఫ్టులు స్వీకరించారన్న అవినీతి ఆరోపణలు నెతన్యాహుపై ఉన్నాయి. అంతే కాదు..

## డిసెంబర్ 31 నాటికి పూర్తయ్యే మరో 100 రోజుల పాలనపై ప్రణాళికను సిద్ధం చేయండి...



రాయల్ జర్నలిజం రాయచోటి, అక్టోబర్ 3: డిసెంబర్ 31 నాటికి పూర్తయ్యే మరో 100 రోజుల పాలనపై ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు. ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి పూర్తవబోయే మరో వంద రోజుల పాలనకు సంబంధించి చేరుకుబోయే లక్ష్యాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా అధికారి తన శాఖకు సంబంధించిన లక్ష్యాలను స్పష్టంగా, నిర్దిష్టంగా ఇవ్వాలని ఆదేశించారు. ఇచ్చిన లక్ష్యాలను సంబంధిత శాఖలు తప్పనిసరిగా చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి వేంపల్లి మెయిన్ రోడ్డు డ్రైనేజీ, మురికి నీరు రావడంతో వాసన తట్టుకోలేక పోతున్న ప్రజలు



లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం రాయల్ జర్నలిజం అక్టోబర్, 3: లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంపల్లి రోడ్డు దారిలో, సుభాన్ షాప్ దగ్గర, రోడ్డు మీద, డ్రైనేజీ మురికి నీరు, వ్యర్థాలు, రోడ్డు మీద పోతున్న, ప్రజలకు నడుస్తూ ఉంటే, కాలికి బురద తగులుకొని, వాసన వస్తూ ఇబ్బందికరంగా ఉంది పంచాయతీ సెక్రెటరీ విజ్ఞప్తి చేసుకున్నారు, దయచేసి లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ స్పందిస్తారని కోరుతున్నాము . రోడ్డు మీద తట్టుకోలేక ముక్కులు మూసుకొని, వాసనకు , సరుకులు తీసుకుపోతున్న వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు మండల ప్రజలు, అధికారులకు విజ్ఞప్తి కోరుతున్నారు వెంటనే స్పందించి లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ త్వరగా మురికి నీరు ఆపించాలని, అలాగే బ్లీచింగ్ పౌడర్, శుభ్రంగా చేయాలని కోరుచున్నాము . ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, అన్నమయ్య జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మద్దిరేవుల రామాంజనేయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు గుడ్‌న్యూస్



విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. నాలుగు రోజుల క్రితం దాదాపు 4200 మంది ఒప్పంద కార్మికులను యాజమాన్యం విధుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలంటూ ఇటీవల ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని భావించిన యాజమాన్యం వారిని విధుల్లోకి తీసుకునేందుకు అంగీకరించింది. ఈ మేరకు ప్రాంతీయ లేబర్ కమిషనర్ సమక్షంలో కాంట్రాక్ట్ పత్రాలపై కార్మిక సంఘాల ప్రతినిధులు సంతకాలు చేశారు. కాగా, సెప్టెంబర్ 27న కొత్త స్టీల్ ప్లాంట్ లో 4200 కార్మికుల ఎంట్రీ పాసులను నిలుపుదల చేసింది. సెప్టెంబర్ 29న కొత్త గేట్ పాస్ విధానం అమల్లోకి తీసుకొచ్చింది. ఆన్ లైన్ లో వారి ఎంట్రీ పాసులను తీసివేయడంతో ప్లాంట్ లోపలికి సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అనుమతించలేదు. వారి సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో కాంట్రాక్ట్ కార్మికులు ఈడీ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. కొందరు కార్మికులు ఆగ్రహంతో కార్యాలయ అద్దాలను ధ్వంసం చేశారు. తక్షణమే సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగి పరిస్థితి చేజారకుండా చర్యలు చేపట్టింది. వారిని అక్కడే నిరసన చేసేందుకు అనుమతించింది. సమస్యకు పరిష్కారం లభించే వరకూ తాము ఇక్కడ్నుంచి కదిలేది లేదని కార్మికులు అక్కడే నిరసన చేపట్టారు. రాత్రంతా అదే భవనంలో ఉండిపోయారు. ఆ తర్వాత మరుసటి రోజు ఉదయం కూర్మన్నపాలెం కూడలి వద్ద వారు నిరసనకు దిగారు. ఈ నేపథ్యంలో జరిగిన చర్చలతో సాయంత్రానికి సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న గేట్ పాస్ విధానాన్ని కొనసాగిస్తామని యాజమాన్యం అంగీకరించింది. వారం రోజుల్లోగా ఆన్ లైన్ గేట్ పాస్ విధానాన్ని పునరుద్ధరించడానికి లేబర్ చట్టాలను అమలు చేయడానికి కూడా అంగీకరించింది. దీంతో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటించారు.

# ఆ మూడు వర్గాల మద్దతెవరికి - వారిదే విజయం..!

న్యూఢిల్లీ : హర్యానా ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. పోలింగ్ కు సమయం సమీపిస్తోంది. పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు చివరి ప్రయత్నాలు చేస్తున్నాయి. పోలింగ్ లో సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషించనున్నాయి. దీంతో..జాట్ తో పాటుగా దళిత, మైనార్టీ ఓట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో, ఎవరి మద్దతెవరికి దక్కుతుంది. ఎవరికి అధికారం దక్కనుందనేది ఉత్కంఠ పెంచుతోంది. హర్యానాలో ఎన్నికల పొత్తులతో సామాజిక లెక్కలు మారుతున్నాయి. జాట్ వర్గం నేతల చేతుల్లో ఉన్న ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ , జన్‌నాయక్ జనతా పార్టీ లు.. జాట్–దళిత కాంబినేషన్‌తో చెరొక దళిత–బహుజన పార్టీలతో జతకట్టాయి. ఐఎన్ఎల్డీ–బీఎస్పీ జతకట్టగా, జేజేపీ–ఏఎస్పీ కలిసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధానంగా జాట్–దళిత–మైనారిటీ కాంబినేషన్‌తో అధికారం దక్కించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. వేర్వేరు కూటములు జాట్–దళిత ఓట్ల తీసుకొచ్చే చీలిక కాంగ్రెస్ పార్టీకే నష్టం కల్గిస్తుందనే విశ్లేషణలు ఉన్నాయి. ఇప్పటికే ఆప్ పోటీలో ఉండటంతో కాంగ్రెస్ ఓట్లకు గండి పడుతుందనే అంచనాలు ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ మాత్రం పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని..ఓట్ల చీలిక తమ విజయాన్ని అడ్డుకోలేదని ధీమా వ్యక్తంచేస్తోంది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా సహా అనేక మంది హర్యానా ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. హామీల వర్షం కురిపిస్తూ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నింటినీ గంపగుత్తగా తమ ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. అటు ఓబీసీ ఓట్లే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. జాట్లు, నాన్ జాట్ వర్గాలుగా చీలిపోవటంతో కొత్త సమీకరణాలను అమలు చేస్తోంది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీకి ఆనుకుని ఉన్న దక్షిణ హర్యానాలోని గురుగ్రాం, ఫరీదాబాద్, భివానీ–మహంద్రగఢ్ లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ గెలుపొందింది. ఈ పార్లమెంట్ స్థానాల పరిధిలో 27 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని ప్రాంతాల్లోనూ గణనీయమైన సంఖ్యలో ఉన్న ఓబీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే గత ఏడాది మనోహర్ లాల్ ఖట్టర్‌ను తప్పించి ఓబీసీ వర్గాల్లో ఆదరణ ఉన్న నేత నయాబ్ సింగ్ సైనీకి ముఖ్యమంత్రి పీఠం అప్పగించింది. డేరా బాబా ప్రభావం ఇప్పటికీ ఆ రాష్ట్రంలో చాలా నియోజకవర్గాలపై ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి గట్టి పోటీ ఇచ్చిన కాంగ్రెస్ ఈ సారి హర్యానాలో గెలుపు పైన భారీ ఆశలతో ఉంది. దీంతో, బీజేపీ – కాంగ్రెస్ లో ఎవరికి అధికారం దక్కుతుందనేది అక్టోబర్ 8న తేలనుంది.

# తిరుమల స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు.. నేడు అంకురార్పణ..



అమరావతి :కలియుగ వైకుంఠ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామిని కొలిచేందుకు నిత్యం భక్తులు బారులు తీరుతుంటారు. తిరుమల దేవస్థానంలో నిత్యం పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. నేటి నుంచి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవ కార్యక్రమానికి నేడు అంకురార్పణం చేపడతారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం ఎంతో ముఖ్యమైనది. ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావాలని కోరుతూ శ్రీవారిని ప్రార్థించేందుకు అంకురార్పణం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సాయంత్రం శ్రీవారి ఆలయంలో సేనాధిపతిని సుందరంగా అలంకరించి విశేష సమర్పణ చేస్తారు. ఆ తర్వాత రాత్రి 7 గంటలకు మాడవీధులగుండా ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. అనంతరం రంగనాయక మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. యాగశాలలో అర్చకస్వాములు కైంకర్యాలు నిర్వహించి స్వామివారికి అంకురార్పణ చేస్తారు. దీంతో తిరుమల వారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. తిరుమల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4వ తేది నుండి 12వ తేది వరకు జరగనున్న దృష్ట్యా, అక్టోబరు 03 రాత్రి 7 నుండి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణం కార్యక్రమం ఉంటుంది.

**9 రోజులపాటు బ్రహ్మోత్సవాలు..**

ఈ అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే పుట్టమన్నులో నవధాన్యాలను నాటుతారు. ఆ నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరు పోస్తూ ఉంటారు. అంకురార్పణం అంటే విత్తనం మొలకెత్తడం అని అర్థం. ఈ అంకురార్పణ కార్యక్రమాన్ని సాధారణంగా సాయంత్రం వేళలో మాత్రమే నిర్వహిస్తారు. సత్యకారుడైన చంద్రుని కాంతిలో ఈ బీజాలు మొలకెత్తుతాయి. ఈ విత్తనాలు ఎంత బాగా మొలకెత్తితే అంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించబడతాయి అన్నది నమ్మకం. బ్రహ్మోత్సవాల ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం ఉంటుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల దర్భ చాప, తాడు ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణానికి ఉపయోగించే దర్భ చాప, తాడును టిటిడి అటవీ విభాగం కార్యాలయం నుండి తీసుకొస్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు గురువారం సాయంత్రం అంకుర్పారణ కార్యక్రమం జరుగుతుంది. ఈ బ్రహ్మోత్సవాలు 9 రోజులపాటు జరగనున్నాయి. అక్టోబర్ 4వ తేది నుంచి 12వ తేది వరకు ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల మధ్య, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల మధ్య వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయి.

# మచిలీపట్నం ప్రజలకు గుడ్ న్యూస్




అమరావతి : కృష్ణా జిల్లా దివిసీమ ప్రజల దశాబ్దాల చిరకాల కోరిక, కల అయిన మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ నిర్మాణానికి తొలి అడుగు పడిందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. మంగళవారం మచిలీపట్నంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ బాలశౌరి పాల్గొని, మాట్లాడారు. మచిలీపట్నం రైల్వే లైన్ అంశం గత ఎన్నికల్లో తాను హామీ ఇచ్చానని, దాన్ని నెరవేర్చేందుకు అన్ని ప్రయత్నాలు చేసి నేడు తొలి అడుగుపడిందని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే లైన్ కోసం త్వరలో సర్వే, డీపీఆర్ అధికారులు తయారు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

**ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ..**

''మచిలీపట్నం పోర్టు కోసం ఉద్యమాలు జరిగినట్లే, మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి. అయితే ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ వాటిని అధిగమించి నేను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలోనే బందర్ పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే ఇటీవలి ఎన్నికల ముందు నా మ్యానిఫెస్టోలో నేను మొట్టమొదటిగా చెప్పిన ప్రాజెక్టు, అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం కోసం. దీన్ని ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేయాలని ఉద్దేశంతో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని పలుమార్లు కలవడం ఈ ప్రాజెక్టు గురించి చెప్పి ఒప్పించడం జరిగింది. మచిలీపట్నం నుంచి రేపల్లె వరకు రైల్వే లైన్ నిర్మించాలని తొలుత ఆలోచన చేయడం జరిగింది. కానీ రేపల్లె నుంచి తెనాలికి రైళ్లు వెళ్లాలి అంటే వెనక్కి వెళ్లినట్లు అవుతుంది. అందుకని మచిలీపట్నం నుంచి చల్లపల్లి, భట్టిప్రోలు, నిడుబ్రోలు, బాపట్ల వరకు ఈ రైల్వే లైన్ పొడిగించాలని రైల్వే మంత్రిని కోరడం జరిగింది. దీని వల్ల దూరం తగ్గడంతోపాటు, సమయం కూడా కలిసి వస్తుందని, ఖర్చు ఆదా అవుతుందని రైల్వే అధికారులకు తెలియజేయడంతో వారు కూడా ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నారు. ఇప్పటికే నర్సాపురం నుంచి మచిలీపట్నం వరకు ఒక రైల్వే లైన్ నిర్మాణానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇక మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు మరో నూతన రైల్వే లైన్ వస్తే.. ఇదంతా కలిపి కోస్టల్ రైల్వే లైన్ అవుతుంది అంటే సముద్ర తీరంలో రైల్వే లైన్ ఏర్పాటు చేసినట్లు అవుతుంది. ఈ లైన్ ప్రయాణికుల కోసం మాత్రమే కాకుండా సరకు రవాణాకు కూడా ఎంతగానో ఉపయోగపడుంది. మీ అందరికీ తెలుసు.. హౌరా టు చెన్నై రైల్వే లైను చాలా ఫేమస్ ట్రంక్ లైన్ . ఈ లైన్‌కు అనుసంధానం చేస్తూ.. మచిలీపట్నం నుంచి బాపట్ల నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. భారతదేశంలోనే అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో విజయవాడ స్టేషన్ ఒకటి. అనేక గూడ్స్ రైళ్లు, ఇతర ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆ మార్గం నుంచి వెళ్లడంతో ఇంకా రద్దీగా మారుతోంది. ఈ నేపథ్యంలో మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు నూతన రైల్వేమార్గం కనుక ఏర్పాటైతే విజయవాడ జంక్షన్ మీద ట్రాఫిక్ భారం తగ్గుతుంది. మచిలీపట్నం నుంచి తిరుపతి, చెన్నై నగరాలకు వెళ్లే ప్రయాణికులకు 70–80 కిలోమీటర్లు దూరం తగ్గడంతోపాటు, చాలా సమయం కూడా ఆదా అవుతుంది. ఈ రైలు మార్గం ఏర్పాటులో ఎంతగానో సహకరిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి ఈ సందర్భంగా నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏదైనా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలంటే ముందుగా సర్వే చేయాలి, డీపీఆర్ రూపొందించాలి. మచిలీపట్నం – బాపట్ల రైల్వే లైన్‌కి సంబంధించి ఈ రెండు పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. త్వరలో ఈ పనులు ప్రారంభమై.. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మీ పార్లమెంట్ సభ్యుడి నా వంతు తప్పకుండా కృషి చేస్తానని కృష్ణా జిల్లా ప్రజానీకానికి మరోమారు విన్న వించుకుంటున్నాను.

# మీ స్థాయికి దిగజారాలి అనుకోవడం లేదు: ఖుష్బూ సుందర్





అమరావతి : సమంత నాగచైతన్య విడాకుల విషయంలో కేటీఆర్ పాత్ర ఉందని దారుణమైన వ్యాఖ్యలు చేసిన తెలంగాణ మంత్రి కొండ సురేఖ పైన పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. ఊహించని విధంగా చాలా జుగుప్సాకరమైన విధంగా సినీనటి సమంత పైన కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల పైన సినీ ప్రముఖులు స్పందిస్తున్నారు. తాజాగా ఖుష్బూ సుందర్ కొండ సురేఖ చేసిన వ్యాఖ్యల పైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఎల్లో జర్నలిజంలో మునిగిపోయే వారు మాత్రమే ఇటువంటి భాష మాట్లాడతారని ఖుష్బూ సుందర్ పేర్కొన్నారు. కొండా సురేఖని ఉద్దేశించి ట్విట్ చేసిన ఆమె మీ మాటలు స్త్రీ తత్వానికి పూర్తి అవమానంగా భావిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా ఈ విషయం పైన స్పందించిన ఖుష్బూ కొండా సురేఖ.. బాధ్యతమైన పదవిలో ఉన్న వ్యక్తి చిత్ర పరిశ్రమ గురించి ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయకూడదు అంటూ పేర్కొన్నారు. సినీ పరిశ్రమ ఇక పై ఇటువంటి వాటిని ఉపేక్షించదని ఖుష్బూ వెల్లడించారు. ఇలాంటి నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేసినందుకు ఒక మహిళగా మొత్తం సినీ పరిశ్రమకు మీరు క్షమాపణ చెప్పాలని ఖుష్బూ డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం అనేది వన్ వే ట్రాఫిక్ కాదని అయినప్పటికీ మేము మీ స్థాయికి దిగజారాలి అనుకోవడం లేదంటూ ఖుష్బూ సుందర్ కొండ సురేఖని ఉద్దేశించి ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే ఇప్పటికే సినీ ప్రముఖుల నుండి కొండ సురేఖ పైన తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తనను టార్గెట్ చేసిన కొండ సురేఖ దురుద్దేశపూర్వకమైన వ్యాఖ్యలు చేసి మరో మహిళను అవమానించారని అలాగే తనకు భార్య, పిల్లలు ఉన్నారని కేటీఆర్ సురేఖ వ్యాఖ్యల పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమెకు లీగల్ నోటీసులు పంపించారు. ఇక కొండా సురేఖ వ్యాఖ్యలు విలువలకు విరుద్ధమని సినీ తారలందరూ భగ్గుమంటున్నారు. సురేఖ వ్యాఖ్యల పైన సారీ చెప్పాలని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తున్న వేళ కొండా సురేఖ కూడా సమంతకు తన వ్యాఖ్యల పట్ల క్షమాపణలు తెలిపారు. ఏది ఏమైనా కేటీఆర్ ను టార్గెట్ చేయబోయిన కొండ సురేఖ అనవసరంగా సమంత నాగచైతన్య విడాకుల ప్రస్తావన తెచ్చి అడ్డంగా ఇరుక్కుపోయారు.

# పవన్ కళ్యాణ్‌ను కలవనున్న టాలీవుడ్ పెద్దలు.. విశాఖకు ఇండస్ట్రీ?



అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను టాలీవుడ్ పెద్దలు త్వరలోనే కలవబోతున్నట్లు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తుంది. దసరా లోపు పవన్ కళ్యాణ్ ను కలవాలని వారు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. అయితే, తెలంగాణలో సినీ పరిశ్రమకు గత కొద్దిరోజులుగా పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ పవన్ కళ్యాణ్ కు వారు విన్నవించనున్నారని టాక్ వినిపిస్తోంది. అదేవిధంగా ఏపీలోని వైజాగ్ స్టూడియోల నిర్మాణం కోసం అవకాశం కల్పించాలని వారు కోరనున్నారని సినిమా ఇండస్ట్రీలో చర్చించుకుంటున్నారు. కాగా, గత కొన్నాళ్లుగా టాలీవుడ్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో సెలబ్రిటీలు ఏపీ వైపు చూస్తున్నారని టాక్. పవన్ కళ్యాణ్‌ను కలిసి.. విశాఖలో సినీ పరిశ్రమకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరనున్నట్లు సమాచారం. తాజాగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై కూడా సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో టాలీవుడ్ సెలబ్రిటీల పేర్లను ప్రస్తావించడంపై సినీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌కు తమ గోడు విన్నవించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు సినిమా ఇండస్ట్రీలో ఇటీవలే చోటు చేసుకున్న అంశాలపై కూడా వారు పవన్ తో చర్చించనున్నారని తెలుస్తోంది. అయితే, విశాఖలో స్టూడియోను ఏర్పాటు చేసినట్లయితే.. ఇండస్ట్రీని విస్తరించడం సాధ్యమవుతుందనే వాదనను కూడా పవన్ తో వినిపించాలని భావిస్తున్నారంటా. ఇదిలా ఉంటే.. పవన్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజుల తరువాత సినిమా ప్రముఖులు ఆయనను కలిసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా వారు చర్చించారు. ఆ చర్చల్లో ప్రముఖ హీరోయిన్ కూడా పాల్గొన్నారు. ప్రముఖ డైరెక్టర్ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన హీరోయిన్ గా నటించిన సుప్రియ కూడా పాల్గొన్న విషయం విధితమే. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తో ఆమె దిగిన ఫొటోలు వైరల్ అయ్యాయి. అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి చాలా ఏళ్ల తరువాత మళ్లీ కలిశారంటూ వార్తలు కూడా వచ్చాయి.

# చంద్రబాబు మరో ఢిల్లీ టూర్-ఆ రెండు ప్రాజెక్టులకు మోక్షం ?



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీ టూర్ కు సిద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలుమార్లు ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు ప్రధాని మోడీతో పాటు ఇతర కేంద్రమంత్రుల్ని తరచుగా కలుస్తున్నారు. అలాగే ఈ చర్చల్లో రాష్ట్రానికి సంబంధించిన పలు డిమాండ్లను నెరవేర్చుకున్నారు కూడా. దీంతో చంద్రబాబు ఈసారి ఢిల్లీ టూర్ పైనా చర్చ జరుగుతోంది. ఈసారి ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు రెండు, మూడు కీలక అంశాలపై ప్రతిపాదనలు పెట్టడంతో పాటు పెండింగ్ లో అంశాలపై చర్చిస్తారు. ఈ నెల 7న సీఎం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈసారి ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కాబోతున్నారు. ఇలాగే రైల్వే మంత్రి అమిత్ షా, జల్ శక్తి మంత్రితోనూ భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు అమరావతి రాజధాని, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పై వీరితో చర్చించేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నారు. చంద్రబాబు ఢిల్లీ టూర్ లో అమరావతి రాజధానికి ప్రపంచ బ్యాంక్ నిధులపై చర్చిస్తారు. ఇప్పటికే రాజధానికి కేంద్రం గ్యారంటీతో రూ.15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై చంద్రబాబు ప్రధాని మోడీ, అమిత్ షాతో చర్చించే అవకాశాలున్నాయి. అలాగే విశాఖ రైల్వే జోన్ శంఖుస్థాపన ముహూర్తంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో చంద్రబాబు చర్చిస్తారు. దీంతో పాటు రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపైనా చర్చలు జరపబోతున్నారు. వీటిలో అమరావతికి ప్రపంచ బ్యాంక్ నిధులు, రైల్వే జోన్ శంఖుస్థాపన ఖాయంగా కనిపిస్తున్నాయి.

# తెలుగుతో సహా ఎనిమిది భారతీయ భాషలలో జెమిని లైవ్!

న్యూఢిల్లీ :అమెరికాకు చెందిన ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ 'గూగుల్ ఫర్ ఇండియా' ఈవెంట్ నేడు ప్రారంభమైంది. ఈ ఈవెంట్‌లో గూగుల్ జెమిని లైవ్‌ను ఆవిష్కరించింది. దీనితో పాటు, కంపెనీ తన మేక్ ఇన్ ఇండియా చొరవను కూడా విస్తరించనుంది. భారతదేశంలో ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ అక్షరాస్యత, సాంకేతికతతో నడిచే పరిష్కారాలను పెంచడం కోసం అమెరికన్ టెక్ కంపెనీ కొత్తగా ఏమి చేస్తుందో ప్రకటించింది. ఇది ఇప్పటికే ఇంగ్లీష్ లో అందుబాటులో ఉంది. ఇప్పుడు గూగుల్ దీనిని భారతదేశంలో తెలుగుతో పాటు మరో 8 ఇతర భాషలలో ప్రవేశపెట్టింది. ఈరోజు నుండే మీరు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. జెమిని లైవ్ ద్వారా, ఏ వ్యక్తి అయినా గూగుల్ జెమిని లైవ్‌కి ప్రశ్నలు అడిగి సమాధానాలను తెలుసుకోవచ్చు. ఈరోజు జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 ఈవెంట్‌లో గూగుల్ సెర్చ్ టీమ్ ప్రొడక్ట్ లీడ్ హేమా బూదరాజు ఈ ప్రకటన చేశారు. కొత్తగా మద్దతిచ్చే భాషలలో హిందీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, తెలుగు, తమిళం, ఉర్దూ ఉన్నాయి. ఈ విస్తరణ భారతదేశంలోని విస్తృత శ్రేణి వినియోగదారులకు ఫీచర్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# బయటపడిన త్రిపురాంతకేశ్వర ఆలయ రహస్యాలు.. 14వ శతాబ్దం నాటి శాసనం




అమరావతి :రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో 14వ శతాబ్దం నాటి మరో శాసనం వెలుగు చూసింది. ఆలయ ప్రాంగణంలోని నంది పక్కనే ఉన్న ఓ స్తంభంపై ఈ శాసనం చెక్కి ఉన్నట్టు గుర్తించారు. 14వ శతాబ్దంలో వీరశైవులుగా ఉన్న భిక్షవృత్తి అయ్యంగార్లు చేయించిన బంగారు ఆభరణాల వివరాలు తెలుపుతూ ఈ స్థంభంపై శాసనం లిఖించారు. ఆ కాలంలో వీరశైవులు భిక్షాటన వృత్తిగా చేసుకుని, అలా సేకరించిన ధనంతో దేవాలయ నిర్వహణ చేసేవారు. అయ్యంగార్లకు భూములు, సంపదలు ఉన్నా భిక్షాటన చేయడం ద్వారా వచ్చిన ఆదాయంతో ఆలయాల పునరుద్ధరణ, నిర్వహణ చేసేవారు. అలా 14వ శతాబ్దంలో త్రిపురాంతకేశ్వరాలయం భిక్షవృత్తి అయ్యంగార్ల ఆధీనంలో ఉందన్న వివరాలను ఈ శాసనం తెలియచేస్తోంది. తాజాగా ఈ శాసనాన్ని చారిత్రక పరిశోధకులు తురిమెళ్ళ శ్రీనివాసప్రసాద్ గుర్తించి వెలుగులోకి తీసుకొచ్చారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలోని ఇదే త్రిపురాంతకేశ్వరస్వామి దేవాలయంలో గతంలో బ్రహ్మీ శాసనం వెలుగులోకి వచ్చింది. ఇది ప్రాకృత భాషలో 2వ శతాబ్దపు నాటి బ్రాహ్మీ అక్షరాలలో లిఖించబడింది. శ్రీశైలానికి తూర్పు ద్వారంగా విలసిల్లుతున్న త్రిపురాంతకం క్షేత్రం శైవ, శాక్తేయ ఆలయాల్లో అతి పురాతనమైంది. ఇక్కడ వేద విశ్వవిద్యాలయం నడిపినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. శ్రీచక్ర ఆకారంలో శక్తి పీఠాల ఆలయాలను నిర్మిస్తుండటం ఆనవాయితీ కాగా త్రిపురాంతకేశ్వరుని ఆలయం శ్రీచక్ర పీఠంపై నిర్మితం కావడంతో ఈ ఆలయానికి ప్రత్యేక విశిష్టత సమకూరింది%ా% ఈ ఆలయం శ్రీశైల ఆలయం కంటే అతి పురాతనమైందిగా చెబుతారు%ా% 7వ శతాబ్ధంలోని కాకతీయుల కాలంలో నిర్మాణం జరిగిన అతి ప్రాచీన ఆలయం త్రిపురాంతక క్షేత్రంగా చెబుతారు. ఆలయానికి వేసిన రంగులను ఇటీవల తొలగించడంతో శిల్ప సంపదతో పాటు గోడలపై శాసనాలు వెలుగులోకి వస్తున్నాయి.

# 'ఈశా ఫౌండేషన్‌పై దర్యాప్తు ఆపండి': మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే




న్యూఢిల్లీ : మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఈశా ఫౌండేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫౌండేషన్‌పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసుల్ని మద్రాసు హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది. దీనిపై తాజాగా కోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఫౌండేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని వెల్లడించింది. ఇక ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసింది. కోయంబత్తూరులో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూరు వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండి పోయారన్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని కోయంబత్తూరు న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదని కుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్య మానసికంగా ప్రభావితమైనట్లు పిటిషనర్ తెలిపారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని, అలాచేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచి బయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలం ఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు. విచారణలో భాగంగా జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసిన ఫొటో చూసిన న్యాయమూర్తులు.. ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ పరిణామాల వేళ.. ఫౌండేషన్ ప్రకటన విడుదల చేసింది. పెళ్లి చేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది. అలాగే హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ.. సుప్రీంను ఆశ్రయించింది. ఫౌండేషన్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. సుమారు 150 మంది పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించి, ప్రతి మూల శోధించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని కోరిన నేపథ్యంలో.. పోలీసు చర్యలను ఆపాలని సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

# భారత్-చైనా సరిహద్దులను సందర్శించిన సీడీఎస్..!



న్యూఢిల్లీ :చీఫ్ ఆఫ్ డిఫెన్స్ జనరల్ అనిల్ చౌహాన్ మిడిల్ సెక్టార్‌లోని భారత్–చైనా సరిహద్దులను సందర్శించారు. ఇది ఇండియన్ ఆర్మీసెంట్రల్ కమాండ్ పరిధిలోకి వస్తుంది. ఇక్కడ దళాల సంసిద్ధతను ఆయన పరిశీలించారు. ఆ ప్రాంతంలోని భద్రతా పరిస్థితులు, క్షేత్రస్థాయిలో అవసరాలను ఆయనకు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా అనిల్ చౌహాన్ స్థానిక జవాన్లతో సంభాషించారు. వారి పనితీరును, ఇతర ఏజెన్సీలతో సమన్వయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌహాన్ అక్కడ ఓ మొక్కను నాటారు. ముందురోజే ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది చైనా ఎల్‌ఏసీ వద్ద గ్రేజోన్ వ్యూహాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఇరుదేశాల సరిహద్దుల్లో పరిస్థితులు స్థిరంగా ఉన్నా.. పరిస్థితి మాత్రం సాధారణస్థితికి రాలేదని ఆయన పేర్కొన్నారు. ఓ చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దౌత్యమార్గాల్లో పురోగతి ఆశాజనకంగా ఉందని.. క్షేత్రస్థాయిలో పెద్దగా మార్పు లేదని వ్యాఖ్యానించారు. "చైనా కృత్రిమ జనావాసాలను సృష్టిస్తోంది. యథాతథ స్థితిని మార్చడానికే ఇదంతా చేస్తోంది. వారి ఇన్ఫ్రా డెవలప్‌మెంట్ కార్యకలాపాలు, ప్రజానివాసాల ఏర్పాట్లకు మేము సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమం కింద భారత్ కూడా సరిహద్దుల్లో మోడల్ విలేజ్‌లను ఏర్పాటుచేస్తోంది. ముఖ్యంగా సరిహద్దుల్లోని మారుమూల గ్రామాలను అభివృద్ధి చేయడమే దీని లక్ష్యం.

# ఇరాన్, చైనా, ఉ.కొరియాల్లో గూఢచారులు కావలెను : సంచలనం సృష్టిస్తున్న సీఐఏ ప్రకటన





న్యూఢిల్లీ : తమ ప్రత్యర్థి దేశాల నుంచి సమాచారం అందించేవారి కోసం అమెరికా నిఘా సంస్థ సీఐఏ జారీ చేసిన సోషల్ మీడియా ప్రకటన సంచలనంగా మారింది. చైనా, ఉత్తరకొరియా, ఇరాన్ నుంచి ఇన్ఫార్మర్ల నియామక ప్రక్రియను చేపట్టింది. ఈ మేరకు ఆ సంస్థ మాండరీన్, ఫార్సీ, కొరియా భాషల్లోని ఎక్స్, ఫేస్బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, లింక్డిన్ అకౌంట్స్‌లో పోస్టు చేసింది. అంతేకాదు.. తమను ఎలా రహస్యంగా సంప్రదించాలో కూడా దానిలో వివరంగా పేర్కొంది. చివరికి డార్క్‌వెబ్‌లో కూడా ఇటువంటి ప్రకటన వెలువడటం గమనార్హం. వీపీఎన్, టోర్ నెట్‌వర్క్ ఆధారంగా తమ అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరింది. ఆయా దేశాలు కేంద్రంగా పనిచేసే వీపీఎన్‌లు మాత్రం వాడొద్దని హెచ్చరించింది. గతంలో రష్యాలో నియామకాలకు ఇటువంటి వ్యూహం వాడి విజయం సాధించినట్లు సియోల్‌లో హాంకాక్ యూనివర్శిటీ ఆఫ్ ఫారెన్ సర్వీస్ ప్రొఫెసర్ మాసాన్ రిచీ పేర్కొన్నారు. ఇతర నియంతృత్వ పాలనలో ఉన్న వ్యక్తులతో కూడా డీల్ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఐఏ ప్రతినిధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కానీ, ప్రజలకు అసలు ఇంటర్నెట్ అందుబాటులో లేని ఉత్తర కొరియాలో ఇది ఎంతవరకు సఫలమవుతుందో చెప్పలేమన్నారు. ముఖ్యంగా సరిహద్దులు దాటి చైనాలో వ్యాపారం చేస్తున్న ఉత్తర కొరియా వారిని లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తోందన్నారు.

# విద్యుత్ వాహన చార్జింగ్ కేంద్రాలకు ఏపీ సర్కార్ రాయితీ



అమరావతి : విద్యుత్ వాహన చార్జింగ్ కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయితీలు అందించబోతోంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేయనుంది. రాష్ట్రంలో ఏర్పాటు చేసే మొదటి 500 ప్రైవేట్ ఛార్జింగ్ కేంద్రాలకు మాత్రమే రాయితీలు వర్తింపజేయనుంది. ఒక్కో కేంద్రం ఏర్పాటుకైన ఖర్చులో 25 శాతం గరిష్ఠంగా రూ. 3 లక్షల చొప్పున రాయితీ ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని ఐదేళ్లలో చెల్లిస్తుంది. అందుబాటులో ఉన్నచోట ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ సంస్థల భూములను లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను నోడల్ ఏజెన్సీగా నూతన పునరుత్పాదక ఇంధన వనరుల సంస్థ (నెడ్‌క్యాప్) పర్యవేక్షించనుంది. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాల్లో మొదట ఏర్పాటు చేసే 150 ఛార్జింగ్ కేంద్రాలకే ప్రభుత్వం నిర్దేశించిన రాయితీలు అందించాలని నిర్ణయించింది. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో సాధ్యమైనన్ని ఎక్కువ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల స్థలాల్లో ఏర్పాటు చేసిన ఈవీ ఛార్జింగ్ స్టేషన్లలో వినియోగించిన విద్యుత్‌పై నిర్వాహకుల నుంచి యూనిట్‌కు రూపాయి చొప్పున లీజుగా వసూలు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. డిమాండ్ రెస్పాన్స్ మేనేజ్‌మెంట్ ఆధారంగా స్మార్ట్ ఈవీ ఛార్జింగ్ కేంద్రాల నిర్వహణకు ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తోంది. టెండర్ల ప్రక్రియ ద్వారా ఛార్జింగ్ పాయింట్ ఆపరేటర్లను నెడ్‌క్యాప్ ఎంపిక చేసేలా ప్రతిపాదించింది. అవసరమైన ఇన్‌పుట్ విద్యుత్‌ను ఓపెన్ యాక్సెస్, గ్రీన్ అమ్మోనియా జనరేటర్ నుంచి తీసుకునే వెసులుబాటును నిర్వాహకులకే కల్పించాలని నిర్దేశించింది. అలాగే జాతీయ రహదారిపై 25 కి.మీ.లకు ఓ ఛార్జింగ్ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదట వచ్చిన 150 కేంద్రాల ప్రతిపాదనలకే రాయితీ వర్తిస్తుంది. అవసరమైన స్థలాన్ని నిర్వాహకులే సమకూర్చుకోవాలి. ప్రైవేటు, వాణిజ్య భవనాల్లో వందకు పైగా కార్ల పార్కింగ్‌కు అవకాశం (కనీసం 5వేల చ.మీ.స్థలం) ఉన్న వాటికి, అపార్టుమెంట్లు, సొసైటీలకు (500 ప్లాట్లు, ఇళ్లు) కలిపి రాయితీ ఇవ్వాలని భావిస్తోంది. ఇందులోనూ మొదటి 50 ఛార్జింగ్ కేంద్రాల ప్రతిపాదనలకే ఇది వర్తిస్తుంది. చార్జింగ్ కేంద్రాలకు రాయితీలతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేలా తక్కువ ధరకే విద్యుత్ అందించేలా ప్రతిపాదన సిద్ధం చేస్తోంది. ప్రస్తుత టారిఫ్ ప్రకారం గంటసేపు ఛార్జింగ్‌కు సగటున రూ. 25 వరకు ఖర్చవుతోందని, దీన్ని కనీసం రూ. 15కు తగ్గించాలన్న ఛార్జింగ్ కేంద్రాల నిర్వాహకుల ప్రతిపాదనలపై ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేస్తోంది.

# అమెరికా వైఖరి ఎవరికి లాభం?



న్యూఢిల్లీ : ఒకవైపు ఇజ్రాయెల్, ఇరాన్ పేట్రేగిపోవడానికి, మరోవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండడానికి అగ్రరాజ్యం అమెరికా వైఖరియే పరోక్ష కారణంగా విశ్లేషకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమనడానికి వెనుక నుండి ఒక వర్గానికి ఏకపక్షంగా అమెరికా కొమ్ముకాస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. మంగళవారం (అక్టోబర్ 1) రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఇరాన్ అకస్మాత్తుగా ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపించింది. ఒక అరగంటసేపు ఇజ్రాయెల్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ తన సైన్యానికి ఇజ్రాయెల్‌కు సహాయంగా రంగంలోకి దూకాలని పిలుపు ఇవ్వడం తీవ్రంగా ఆక్షేపించవలసిన విషయం. ఇరాన్ క్షిపణుల దాడి చేస్తుందని అంతకు రెండు గంటలకు ముందే ఇజ్రాయెల్‌ను హెచ్చరించడం కూడా ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. పశ్చిమాసియాలో రావణ కాష్ఠంలా రణజ్వాలలు ఎగసిపడుతుంటే మధ్యవర్తిత్వం వహించి ఆయా దేశాల మధ్య ప్రతీకారాగ్నిని చల్లార్చవలసిన అగ్రరాజ్యం ఆ మంటలకు చలికాచుకుంటుండడంలో వ్యూహం ఏమిటి? ఇజ్రాయెల్, హమాస్, ఇరాన్ వీరంతా ఒకరినొకరు దాడులతో, ప్రతిదాడులతో దేశాలను శ్మశానంగా మార్చి, ప్రజానీకంలో కనీసం రోగులనైనా కొనఊపిరితో బట్టకట్టనీయ కుండా మారణహోమం సాగుతుంటే మిగిలిన నెత్తురుటేరుల మట్టిని ఎవరైనా ఎలా పాలించగలుగుతారు? పాలించి ఏం సాధిస్తారు. ఇది కేవలం రాక్షసత్వం తప్ప మరేం కాదు. అగ్రరాజ్యం అమెరికా ఇదంతా ఏమీ పట్టనట్టు ప్రేక్షక పాత్ర వహించడమే కాకుండా తన మిత్రపక్షం ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా అండదండలు అందిస్తోంది. ఇజ్రాయెల్‌కు, హమాస్ సంస్థకు గాజాలో సాగుతున్న యుద్ధంలో తక్షణం మానవతాయుతంగా కాల్పుల విరమణను పాటించాలంటూ ఐక్యరాజ్యసమితి కొన్ని నెలల క్రితమే చొరవ తీసుకుని భద్రతా మండలిలో తీర్మానాన్ని ప్రతిపాదించగా వీటో అస్త్రం ద్వారా అమెరికా మోకాలడ్డడం ఎవరూ మర్చిపోలేదు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ యుద్ధం ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా మారుతున్నదని హెచ్చరిస్తూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అత్యంత మానవ విషాదాన్ని అరికట్టడానికి ఐక్యరాజ్యసమితి అరుదుగా ప్రయోగించే నిబంధన కింద ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. 15 మంది సభ్యులు గల భద్రతా మండలిలో తీర్మానానికి అనుకూలంగా 13 మంది ఓటు వేయగా, బ్రిటన్ గైర్హాజరైంది. అమెరికా ఒక్కటే వీటోను ప్రయోగించి తీర్మానం అమలులోకి రాకుండా నీరు కారించింది. ఈ తీర్మానం అమలైతే హమాస్‌కే మేలు జరుగుతుందని ఆనాడు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు వితండవాదన లేవదీశాయి. ఇజ్రాయెల్‌పై మొదట హమాస్ జరిపిన దాడిలో 1700 మంది దుర్మరణం పాలయ్యారు. ఆ సమయంలో హమాస్ కొంత మంది ఇజ్రాయెలీలను బందీలుగా తీసుకెళ్లింది. ఇదంతా వాస్తవమే. కానీ బందీలను విడిపిస్తామని, హమాస్‌ను మట్టుబెడతామని ఇజ్రాయెల్ అప్పటి నుంచి సాగిస్తున్న దాడుల్లో ఎన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయారో ప్రపంచానికి తెలిసిందే. 1967 లో వారం రోజుల పాటు జరిగిన యుద్ధంలో తూర్పు జెరూసలెం సహా జోర్డాన్ నది పశ్చిమతీరం, గాజా ప్రాంతం ఇజ్రాయెల్ స్వాధీనమైపోయాయి. ఈ రెండు ప్రాంతాల్లోని పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దయాదాక్షిణ్యాల మీదనే బతుకుతున్నారు. వారికి గుర్తింపు పొందిన సొంత భూభాగమంటూ లేదు. ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాలు రెండూ ఇరుగుపొరుగున శాంతియుత సహజీవనం సాగించేలా ఏర్పాటు జరగాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, అందుకు అమెరికా సహకరించడం లేదు. ఈ నేపథ్యంలో హమాస్ అవతరించి గాజా భూభాగంలోని పాలస్తీనియన్ల మద్దతు పొందుతోంది. అమెరికాలో అధికారంలోకి ఎవరు వచ్చినా అక్కడి యూదు ఓట్ల పరంగానూ, అరబ్ దేశాలను అణచి ఉంచే కుతంత్రం కోసం అంతర్జాతీయ రాజకీయాల్లో పైచేయి సాధించడం కోసం స్వతంత్ర పాలస్తీనా వ్యతిరేక వైఖరిని అమెరికా కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ దురాక్రమణకు కొమ్ముకాస్తూ వస్తోంది. పాలస్తీనాకు స్వతంత్ర దేశాన్ని ఇవ్వనంత వరకు ఇలాగే పరస్పర దాడులు కొనసాగుతూ ఉంటాయి. మారణ హోమం, రక్తపాతం తరచుగా సంభవిస్తూనే ఉంటాయి. ఇజ్రాయెల్‌కు దాని మద్దతుదారులైన అమెరికా, పాశ్చాత్య దేశాలకు కావలసింది కూడా ఇదే. అంతర్జాతీయ రంగంలో అమెరికా బలం సన్నగిల్లితే కానీ ఇజ్రాయెల్ దారికి వచ్చే సూచనలు లేవు. మరోపక్క ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఎంతకాలం ఇంకా కొనసాగుతుందో చెప్పలేం. ఉక్రెయిన్ సొంత బలంతో కాకుండా అమెరికా నుంచి లభించే ఆయుధ సాయంతో రష్యాతో ఢీకొంటోంది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా చైనా ఇరాన్‌కు మద్దతు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాలస్తీనియన్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది.

# డాబర్ షేర్లు 8 శాతం డౌన్.. టార్గెట్ ధర ఇదేనంటున్న నిపుణులు



అమరావతి : సెప్టెంబర్ చివరి త్రైమాసికంలో ఆదాయం పడిపోతుందని కన్జ్యూమర్ గూడ్స్ తయారీ సంస్థ డాబర్ అంచనా వేయడంతో ఈ రోజు ఉదయం ట్రేడింగ్‌లో డాబర్ షేరు 8 శాతం క్షీణించి మూడు నెలల కనిష్ట స్థాయి రూ. 571ను తాకింది. ఈ అంచనా విశ్లేషకులు స్టాక్ కోసం వారి టార్గెట్ ధరను తగ్గించడానికి దారితీసింది. ఇది మార్చి 2022 తర్వాత అతి పెద్ద కరెక్షన్‌గా మారింది. క్యూ2 ఎఫ్వై 25లో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు వినియోగదారుల కొనుగోలు శక్తిని, వినియోగాన్ని ప్రభావితం చేసినందున సెప్టెంబర్ చివరి త్రైమాసికంలో ఆదాయం మిడ్ సింగిల్ డిజిట్ శాతం శ్రేణిలో పడిపోతుందని కంపెనీ మంగళవారం తెలిపింది. ఈ కారణంగా తమ వ్యాపారంపై, ముఖ్యంగా బేవరేజ్ కేటగిరీలో కొంత ప్రభావం పడిందని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్ లో తెలిపింది. 2024 మార్చితో ముగిసిన సంవత్సరానికి ఆహార, పానీయాల విభాగం మొత్తం ఆదాయంలో 14% వాటాను కలిగి ఉంది. భారతదేశంలో నైరుతి రుతుపవనాల వర్షపాతం ఈ సీజన్లో నాలుగు సంవత్సరాల గరిష్టానికి చేరుకుంది. ఇది దీర్ఘకాలిక సగటులో 108% నమోదై 934.8 మిల్లీమీటర్లుగా ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. 868.6 మిల్లీమీటర్ల వర్షపాతం భారతదేశంలో దీర్ఘకాలిక సగటు. ఏదేమైనా, తమ అంతర్జాతీయ వ్యాపారం టాప్ లైన్లో రెండంకెల స్థిర కరెన్సీ వృద్ధిని నమోదు చేస్తుందని కంపెనీ అంచనా వేస్తోంది. ఈ త్రైమాసికంలో మసాలా వ్యాపారం రెండంకెల వృద్ధితో మంచి పనితీరును కొనసాగించిందని తెలిపింది. క్యూ3 నుంచి వృద్ధి పుంజుకుంటుందని కంపెనీ ధీమా వ్యక్తం చేసింది.

**టార్గెట్ ధర తగ్గింపు**

దేశీయ బ్రోకరేజీ సంస్థ ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డాబర్ షేరు రేటింగ్‌ను 'కొనుగోలు' నుంచి సవరించి 'యాడ్' రేటింగ్‌కు డౌన్ గ్రేడ్ చేయడంతో పాటు టార్గెట్ ధరను రూ. 750 నుంచి రూ. 650కి తగ్గించింది. "డాబర్ సాపేక్షంగా తక్కువ పనితీరు కనబరిచింది. ఇది సమీపకాలంలో కొనసాగుతుందని అంచనా వేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పుంజుకోవడం, మెరుగైన శీతాకాల అమ్మకాల నేపథ్యంలో వ్యాపార రికవరీపై ఆశాభావం వ్యక్తం చేసున్నాం' అని పేర్కొంది. గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ సిటీ కంపెనీ బిజినెస్ అప్డేట్ తర్వాత డాబర్ షేర్ల టార్గెట్ ధరను రూ. 570కి తగ్గించి, స్టాక్‌పై 'సెల్' రేటింగ్ కొనసాగించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో డాబర్ ఇండియా అత్యంత బలహీనంగా ఉంటుందని ఇన్వెస్టెక్ అంచనా వేసింది. ఒక్కో షేరు టార్గెట్ ధర రూ. 638తో బ్రోకరేజీ సంస్థ ఈ షేరుపై 'హోల్డ్' రేటింగ్ ను కలిగి ఉంది.

# NDA Does Not want YSRCP Support

YS Jagan addressed a meeting with party members after losing the election, stating that YSRCP has the strength to stall government bills in the Legislative Council and exercise veto power in the Rajya Sabha.The party has 30 MLCs in the Legislative Council and 11 members in the Rajya Sabha.Both YS Jagan and Vijay Sai Reddy appeared overconfident in their strength, assuming that all members would remain loyal to YSRCP indefinitely. Despite having 4 MPs in the Lok Sabha and 11 MPs in the Rajya Sabha, recent developments have shaken this confidence.Now, Mopidevi Venkataramana and Beeda Mastan Rao have resigned and announced their decision to join TDP. Alla Ayodhya Ramireddy, Pilli Subhash Chandra Bose, Meda Venkata Reddy, R. Krishnaiah, and Golla Baburao are expected to follow suit. They seem to be aligning with other parties.Political sources suggest that only YV Subbareddy, Vijayasai Reddy, Niranjan Reddy, and Parimal Natwani will remain with YSRCP in the Rajya Sabha. If this scenario unfolds, YSRCP's influence in the House will become nominal. As a result, the NDA my no longer need to rely on YSRCP for the passage of important bills.Meanwhile, Chandrababu's government is intensifying its crackdown on corruption during Jagan's administration. Cases are being filed against senior officials and IPS officers involved in cross-border exploitation and illegal activities in liquor, mining, and sand dealings.CM Chandrababu has ordered a comprehensive inquiry into a case involving a Mumbai actress, which is being actively pursued. At a time when the party is in despair, the Jagan couple's trip to London is drawing significant attention in political circles.

## India set to commission third N-powered ballistic missile submarine in 6 months



Amid the ongoing border standoff with China, India is planning to commission its third nuclear-powered ballistic missile submarine (SSBN) in six months to further bolster its sea-based leg of the nuclear weapons triad, the Times Of India reported on Friday.The report comes a day after the formal induction of the second such boat into the Strategic Forces Command as INS Arighaat at Visakhapatnam on Thursday.The third SSBN is currently undergoing trials ahead of her commissioning as INS Aridhaman early next year, the report said. The third SSBN is slightly bigger than the first two, INS Arihant & INS Arighaat, and capable of carrying more long range nuclear-tipped missiles.Citing sources in the know, the TOI report says that INS Arighaat is also capable of carrying some K-4 missiles, which have a strike range of over 3,000-km, unlike her forerunner INS Arihant that is armed only with the 750-km range K-15 missiles.Crucial for credible strategic deterrence amid the continuing confrontation with China, SSBNs are capable of staying submerged for months and thus act as the most secure, survivable and stealthy platforms for second-strike capabilities. These submarines also act as a deterrence for adversaries planning a surprise first strike.The second Arihant-Class submarine 'INS Arighaat' was commissioned into the Indian Navy on August 29, 2024 at Visakhapatnam in the presence of Defence Minister Rajnath Singh.In his address, Singh exuded confidence that 'Arighaat' will further strengthen India's nuclear triad, enhance nuclear deterrence, help in establishing strategic balance and peace in the region, and play a decisive role in the security of the country.The minister also recalled former Prime Minister Atal Bihari Vajpayee's "political will" that put India on a par with nuclear weapon states by conducting the Pokhran-II tests in 1998."Today, India is surging ahead to become a developed country. It is essential for us to develop rapidly in every field, including defence, especially in today's geopolitical scenario. Along with economic prosperity, we need a strong military. Our government is working on mission mode to ensure that our soldiers possess top-quality weapons and platforms made on Indian soil" he said.INS Aridhaman and the fourth under-construction SSBN will be even more potent. With a 7,000-tonne displacement and 125 metres long, they will be able to carry larger number of K-4 missiles.The four submarines, built under the classified advanced technology vessel project laun ched in 1990s at a cost of over Rs 90,0 00 crore, are still less than half the size of SSBNs of the US, China and Russia.

## Cognizant's Chennai Headquarters Up For Sale; Here's Why




IT major Cognizant has put its Chennai headquarters up for sale. The sale of the prime property, which has been serving as Cognizant's India headquarters for over two decades, will fetch the company at least Rs 750 crore, Times of India reported.The property, which is located at Okkiyam Thoraipakkam, comprises a 15-acre land parcel and four lakh sq ft office space on Chennai's IT corridor.Real estate consultant JLL has been mandated by Cognizant to sell the property. It is in early discussions with local developers Baashyaam Group and Casagrand for the sale.Cognizant plans to vacate the campus by December 2024, according to the TOI report. The company will shift to its new India headquarters at MEPZ near Tambaram on the GST Road.The shifting is part of Cognizant's ongoing process of consolidating its operations in three of its own buildings at MEPZ, Sholinganallur, and Siruseri.Cognizant's current Thoraipakkam campus is the one from where co-founders Lakshmi Narayanan and Chandrasekaran operated as well. Cognizant's remote ringing of the Nasdaq opening bell was also held on this campus.

## In Message To Pakistan, Jaishankar Says Actions Have Consequences

In an apparent reference to cross-border terrorism, External Affairs Minister S Jaishankar on Friday gave out a strong message to Pakistan and said "actions have consequences", and that the "era of uninterrupted dialogue" with the neighbouring country had ended.Speaking at a book launch event in New Delhi, Jaishankar stressed that the relationship between India and Pakistan will be shaped by how events unfold.

**'Article 370 is done'**

"The era of uninterrupted dialogue with Pakistan is over," Jaishankar said. He referenced the abrogation of Article 370, which granted special status to Jammu and Kashmir, saying, "So far as J&K is concerned, Article 370 is done."On whether India is content with continuing ties with Pakistan in their current state, he said, "Maybe yes or maybe no. What I do want to say is that we are not passive. Whether events take a positive or a negative turn, either way, we will react."

**India's Neighbourhood**

During the event, Jaishankar also responded to criticisms of the country's regional influence, noting that neighbouring countries often seek India's involvement only when it suits their political needs. zAttending a separate event, another NDA minister from the Narendra Modi cabinet slammed Pakistan and questioned the feasibility of engaging in dialogue.Speaking to reporters, Union Minister G Kishan Reddy responded to calls from the National Conference (NC) and Congress for talks with Pakistan, stating that India had previously attempted dialogue under leaders such as former Prime Minister Atal Bihari Vajpayee and current PM Modi.Reddy argued that despite these efforts, Pakistan has shown no genuine interest in fostering friendship with India. He accused Pakistan of perpetuating terrorism and targeting Indian soldiers,



saying, "How can we speak to them when they are intent on increasing terrorism and destroying India?" Islamabad and New Delhi have a long history of strained relations, primarily due to the Kashmir issue as well as the cross-border terrorism emanating from Pakistan.India has been maintaining that it desires normal neighbourly ties with Pakistan while insisting that the onus is on Islamabad to create an environment that is free of terror and hostility for such an engagement.

## Engineering college 'student' secretly records women in washrooms, accused of selling over 300 obscene videos

On Thursday (29th August), protests broke out at the campus of SR Gudlavalleru Engineering College in Krishna district of Andhra Pradesh after a hidden camera was discovered inside the washroom of the girl's hostel.In visuals that have surfaced on social media, the female students at the hostel were heard chanting 'We want justice' and demanding strict action against the culprit.According to reports, the accused was identified as Vijay Kumar, a final-year-student of the SR Gudlavalleru Engineering College. The police have seized his laptop and recovered over 300 obscene videos. Kumar has now been arrested.It is suspected that the accused sold the videos to other students. Following an upheaval over



the crime, Andhra Pradesh CM Nara Chandrababu Naidu ordered an inquiry into the case.In a statement, TDP leader Nara Lokesh stated, "I asked the authorities for details about the protest of female students at Gudlavalleru Engineering College of Krishna District. I have ordered an inquiry into the allegations of hidden cameras.""Strict action will be taken against the culprits and those responsible if it is found that they have committed a mistake in the investigation. Managers should take early steps without ragging and harassment in colleges," he emphasised.It remains unknown whether students other than Vijay Kumar were involved in setting up the camera, recording the female students of the college and distributing the obscene videos.The disturbing case is reminiscent of theinfamous 'Udupi bathroom case'of 2023 when three students, namely, Shabanaz, Alfiya and Alimath Ul Safa secretly recorded their Hindu classmate using washroom and then deleted the video to destroy evidence.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM










# ధోనీ కోసమే అన్‌క్యాప్డ్ రూల్: భారత మాజీ క్రికెటర్



ఐపీఎల్ 2025 సీజన్‌లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ నిబంధనను అమల్లోకి తీసుకురావాలని ఐపీఎల్ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాన్ని భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తిక్ సమర్థించాడు.ధోనీ కోసమే ఈ నిబంధనను రూపొందించారని పేర్కొన్నాడు. ఏ భారత ఆటగాడైనా ఐపీఎల్ సీజన్‌కు ముందు అయిదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ తుది ఎలెవన్ (టెస్టు, వన్డే, టీ20)లో ఆడకపోతే లేదా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కలిగి ఉండకపోతే.. అతడిని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా పరిగణిస్తారు. ఈ నిబంధన భారత ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది. దీని ప్రకారం చెన్నై సూపర్ కింగ్స్ ఎంఎస్ ధోనీ ని రిటైన్ చేసుకుంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే, దీనిపై ధోనీ, సీఎస్కే ఎలాంటి ప్రకటన చేయలేదు.''అందరూ దీనిగురించే మాట్లాడుకుంటున్నారు. ఈ నిబంధన ఒక వ్యక్తి (ధోనీని ఉద్దేశించి) కోసం రూపొందించారు. నేను దానికోసమే ఎదురుచూశాను. ఐపీఎల్‌లో ఈ వ్యక్తి ప్రధాన పాత్ర పోషించాడు. బీసీసీఐ అన్ని టీమ్‌లకు లబ్ధి చేకూర్చడంతోపాటు తాను కూడా లాభపడుతోంది. లీగ్‌ను 15-18 సంవత్సరాలుగా విజయవంతంగా ముందుకుతీసుకెళ్తూ ఆటగాళ్లను కూడా సంతోషంగా ఉంచుతోంది. ఏ టీవీ బ్రాడ్‌కాస్టర్‌ని అడిగినా ఈ ఆటగాడు (ధోనీ) మైదానంలో అడుగుపెడితే రేటింగ్స్ పెరుగుతాయనే సమాధానం వస్తుంది. ఇది వాస్తవం. లీగ్‌కు ఉపయోగపడే పనిని ఎందుకు చేయకకూడదు? మీరు తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే. అన్‌క్యాప్డ్ రూల్ గురించి అన్ని జట్లకు సమాచారం అందించారు. ఫ్రాంఛైజీలు ఓకే చెబితే ముందుకెళతారు. దీనిని టీమ్‌లు వ్యతిరేకించవు. అతను స్పెషల్ క్రికెటర్'' అని దినేశ్ కార్తిక్ వివరించాడు.ఈసారి ఫ్రాంఛైజీలు ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి ఐపీఎల్ పాలకవర్గం అనుమతినిచ్చింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కలిసి ఉంటుంది. అట్టిపెట్టుకున్న అయిదుగురి కోసం రూ.75 కోట్లు ఖర్చు పెట్టాల్సివుంటుంది. జట్టు దగ్గర ఉండే మొత్తం రూ.120 కోట్లు. ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించేందుకు అక్టోబర్ 31 తుది గడువు. నవంబరులో ఐపీఎల్ వేలం జరిగే అవకాశముంది.

# అలా అని మీకు చెప్పానా? అవన్నీ రూమర్స్: మహ్మద్ షమి



టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమి గత ఏడాది జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే.అప్పట్నుంచి విశ్రాంతి తీసుకున్న అతడు.. ఐపీఎల్ 2024 సీజన్‌లోనూ ఆడలేదు. టీమ్‌ఇండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు షమి ఇప్పుడిప్పుడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. రంజీ ట్రోఫీలో ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకొని ఆసీస్ టెస్టు సిరీస్ నాటికి సిద్ధం కావాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఈ క్రమంలో షమి మోకాలిలో సమస్య మళ్లీ తిరగబెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ కథనాలను అతడు ఖండించాడు. అవన్నీ రూమర్స్ అని కొట్టిపారేశాడు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశాడు."ఇలాంటి నిరాధారమైన రూమర్స్ ఎందుకు? నేను రికవరీ అవడానికి ఎంతో కష్టపడుతున్నాను. బోర్డర్ గవాస్కర్ సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు బీసీసీఐ కానీ, నేను కానీ చెప్పలేదు. ఇలాంటి ఆధారాల్లేని వార్తలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. దయచేసి ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేయకండి" అని పేర్కొంటూ తన గురించి వివిధ వెబ్‌సైట్లలో వచ్చిన వార్తలతో కూడిన ఫొటోని షమి పోస్ట్ చేశాడు.మరోవైపు, షమి వేగంగా కోలుకుంటున్నాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతడి పురోగతిని బోర్డు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, ఈ నెలలో కివీస్‌తో ప్రారంభం కానున్న మూడు టెస్టుల సిరీస్‌లో ఆడాలనే లక్ష్యంతో అతడు సాధన చేస్తున్నాడని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. కివీస్‌తో సిరీస్ నాటికి ఫిట్‌గా లేకపోతే నవంబర్‌లో ప్రారంభం కానున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీతో షమి పునరాగమనం చేసే అవకాశాలున్నాయి. ఈ ఐదు టెస్టుల సిరీస్ ఆస్ట్రేలియా వేదికగా నవంబర్ 22 నుంచి మొదలవనుంది. పేస్ బౌలింగ్‌కు అనుకూలించే ఆసీస్ పిచ్‌లపై షమి కీలకపాత్ర పోషిస్తాడని ఇప్పటికే పలువురు మాజీలు అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. బుమ్రా, సిరాజ్, ఆకాశ్‌దీప్‌తోపాటు షమి కూడా జట్టులో ఉంటే పేస్ ఎటాక్ మరింత బలంగా ఉండనుంది. ఆస్ట్రేలియా వరుసగా రెండుసార్లు ఈ సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా.. మూడోసారి కూడా కంగారులను ఓడించి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది.

# కమల్ 'థగ్ లైఫ్'.. ఎక్కడి వరకు వచ్చింది?




విలక్షణ నటుడు కమల్ హాసన్.. ఫుల్ జోష్ మీద ఉన్న విషయం అందరికీ తెలిసిందే. వరుస సినిమాలు చేస్తూ బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుని అలరిస్తున్నారు. రీసెంట్ గా ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన పాన్ ఇండియా మూవీ కల్కి 2898 ఏడీలో సుప్రీమ్ యాస్కిన్ రోల్ లో నటించారు. సినిమాలో కొద్ది సేపే కనిపించినా.. ఓ రేంజ్ లో మెప్పించారు. తన గెటప్ తో ఒక్కసారిగా భయపెట్టారు. సీక్వెల్ లో ఆయన రోల్ ఫుల్ లెంగ్త్ లో ఉండనుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు.రీసెంట్ గా భారతీయుడు-2తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కమల్.. తన నటనతో ఆకట్టుకున్నారు. కానీ సినిమా మాత్రం అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో థగ్ లైఫ్ చేస్తున్నారు. పొన్నియన్ సెల్వన్ వంటి హిట్ తర్వాత మణిరత్నం తీస్తున్న సినిమా కావడంతో థగ్ లైఫ్ పై భారీ అంచనాలున్నాయి. అదే సమయంలో ఇప్పటికే మణిరత్నం, కమల్ హాసన్ కాంబో 36 ఏళ్ల క్రితం రిపీట్ అయిన విషయం తెలిసిందే.1987లో కమల్ హీరోగా మణిరత్నం నాయగన్ మూవీ తెరకెక్కించారు. తెలుగులో నాయకుడుగా డబ్ అయిన ఆ మూవీ అప్పట్లో సంచలన విజయాన్ని సాధించింది. ఆ తర్వాత అనేక కారణాల వల్ల వారిద్దరూ కలిసి వర్క్ చేయలేదు. అనేక ఏళ్ల తర్వాత వారి కాంబోలో థగ్ లైఫ్.. రాబోతుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ చిత్రంలో కమల్ మూడు భిన్న కోణాలున్న పాత్రల్లో సందడి చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.2024 జనవరిలో షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. రీసెంట్ గా కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా.. ఇటీవల కమల్ తన డబ్బింగ్ పార్ట్ ను పూర్తి చేశారట. త్వరలో రిలీజ్ డేట్ పై మేకర్స్ అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారని సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కమల్ చేతిలో ఉన్న భారతీయుడు-3 కన్నా ముందే థగ్ లైఫ్.. ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.ఇక థగ్ లైఫ్ సినిమా విషయానికొస్తే.. భారీ బడ్జెట్ తో రాజ్ కమల్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. త్రిష, శింబు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి, జయం రవి, పంకజ్ త్రిపాఠి, అభిరామి, గౌతమ్ కార్తీక్, నాజర్ తదితరులు యాక్ట్ చేస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మరి థగ్ లైఫ్.. ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# ఓల్డ్ వింటేజ్ బ్యూటీలా గుంటూరు ఘాటు భామ!



నవతరం భామ శ్రీలీల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మాస్ కి మాస్ ..క్లాస్ కి క్లాస్ అన్ని సెక్షన్లకు రీచ్ అయిన అమ్మడు శ్రీలీల. అనతి కాలంలోనే స్టార్ లీగ్ లో స్థానం సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు ఎంత బిజీగా ఉందన్నది చెప్పాల్సిన పనిలేదు. తెలుగు సినిమాలతో పాటు తమిళ సినిమాల్లోనూ బిజీ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. ఫేంలో ఉన్నంత కాలమే అవకాశాలు అన్న సంగతి అమ్మడు తొందరగానే గుర్తించి ముందుకు సాగుతుంది.సెకెండ్ లీడ్..ఫస్ట్ లీడ్ అనే తారతమ్యం లేకుండా ఎలాంటి ఆఫర్లకైనా ఎస్ చెబుతుంది. అలాగే సోషల్ మీడియాలో అంతే యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో కుర్రాళ్లను అలరిస్తుంది. ఫోటో షూట్ అయినా..వెకేష్ నుంచి రిలీజ్ చేసే పిక్స్ అయినా సంథింగ్ స్పెషల్ గా ఉండేలా చూసు కుంటుంది. ఈ మధ్య కాలంలో శ్రీలీల తల్లి కూడా ఎక్కువగా వెంట ఉండి హైలైట్ అవుతున్నారు.డాటర్ తో పాటు మమ్మీ కూడా ఈవెంట్లలో పాల్గొనడంతో శ్రీలీల డిమాండ్ పెరిగింది? అనడానికి ఇదొక ప్రూఫ్ అనొచ్చు. హీరోయిన్లు బిజీగా ఉంటేనే వాళ్ల అమ్మలు కూడా వెంట కనిపించడం పరిపాటే. తాజాగా శ్రీలీల కొత్త ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో అమ్మడు ఓల్డ్ వింటేజ్ భామని తలపించింది.బ్లాక్ అండ్ వైట్ లో అలరించింది. మోడ్రన్ దుస్తుల్లోనే పాత తరం హీరోయిన్ తలపించింది. పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ లో తళుకులీనింది. జెబ్బల గౌను డిజైన్...మెడ చెట్టూ గులాబీ పూలతో డిజైన్ చేసి ఔట్ ఫిట్ లో శ్రీలీల ఎంతో అందంగా కనిపిస్తుంది. ఇందులో అమ్మడు ఎంతో ఆకర్షణీయంగా ముస్తాబైంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.

# హీరోయిన్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్..!



కెరీర్ లో సక్సెస్ లేకపోతే కొంతమందికి అవకాశం వచ్చినా ఏదో వచ్చిందిలే చేసేద్దాం లే అన్నట్టుగా ఉంటుంది. ముఖ్యంగా అసలేమాత్రం ఫాం లో లేని భామలు కొన్ని ఛాన్స్ లు వచ్చినా అంతగా ఆసక్తి పెట్టలేరు. కానీ తెలుగు అమ్మాయి రీతు వర్మ వాళ్లకి భిన్నంగా ఛాన్స్ వచ్చింది అంటే చాలు దాని కోసం ప్రాణం పెట్టేస్తుంది. హిట్లు ఫ్లాపులు అనేవి కొన్నిసార్లు లక్ ని బట్టి తగులుతాయి. ఐతే సినిమాకు తాము పెట్టాల్సిన ఎఫర్ట్స్, పడాల్సిన కష్టం పడ్డాక ఒకవేళ అది వర్క్ అవుట్ కాకపోయినా సరే అందులో నటించిన హీరోలైనా, హీరోయిన్స్ అయినా పెద్దగా ఫీల్ అవ్వరు.అలాంటి కేటగిరిలోకే వస్తుంది రీతు వర్మ. ఇప్పటివరకు చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫ్లాపులే ఎక్కువ అయినా కూడా అమ్మడు ఎక్కడ కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వట్లేదు. అందుకే వచ్చిన పాత్రకు తన డెడికేషన్ చూపించి పాత్రకు కొత్త వన్నె తెస్తుంది. ప్రస్తుతం రీతు వర్మ శ్రీ విష్ణుతో శ్వాగ్ సినిమాలో నటించింది. సినిమాలో ఆమెది చాలా ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది.మూడు తరాల కథలతో వస్తున్న శ్వాగ్ సినిమాలో రీతు వర్మ కూడా రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించింది. ఐతే ముఖ్యంగా ఒక పాత్ర కోసం అమ్మడు చాలా వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. శ్వాగ్ సినిమాలో రుక్మిణి దేవి పాత్ర కోసం రీతు వర్మ చాలా బరువు తగ్గారట. సినిమా కోసమే తను చేస్తున్న పాత్ర కోసమే రుక్మిణి వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. సినిమా కోసం ఆమె చూపించే డెడికేషన్ చూసిన కొందరు ఇలాంటి వారికి తప్పకుండా సక్సెస్ రావాలని అంటున్నారు.వరుస సక్సెస్ లతో ఫాం లో ఉన్న శ్రీ విష్ణు శ్వాగ్ తో హ్యాట్రిక్ కొడతాడా.. కెరీర్ లో అసలు దూకుడు లేని రీతు వర్మ కెరీర్ లో జోష్ వచ్చేలా చేస్తాడా అన్నది చూడాలి. శ్వాగ్ సినిమాతో రీతు వర్మ తిరిగి ఫాం లోకి రావాలని ఆమె ఫ్యాన్స్ కూడా కోరుతున్నారు. అక్టోబర్ 4న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. హసిత్ గోలి డైరెక్ట్ చేసిన శ్వాగ్ సినిమా రిజల్ట్ మీద చిత్ర యూనిట్ అంతా సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన విషయం తెలిసిందే.

# హీరోలే విలనిజం.. అలా సెట్ చేశారు..!



ఒకప్పుడు హీరో అంటే కేవలం హీరో పాత్ర మాత్రమే చేసే వారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది హీరోలే విలన్లుగా మారి ఫ్యాన్స్ ని మెప్పిస్తున్నారు. హీరో, విలన్ చేసే పాత్ర ఏదైనా ప్రేక్షకులను అలరించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారు. స్టార్ హీరోల్లో కొందరు తమ ఇమేజ్ ని పక్కన పెట్టి విలన్ గా కూడా అదరగొట్టేస్తున్నారు. అలాంటి వారిలో ముందుగా చెప్పుకోవాల్సి వస్తే టాలీవుడ్ లో రానా ముందుంటాడు. బాహుబలి ఎంత బలవంతుడు అన్నది తెలియాలంటే అతని ప్రతినాయకుడు భళ్లాలదేవా ఎంత బలవంతుడో తెలుసుకోవాలి. ఆ సినిమాలో ప్రభాస్, రానా ఫైట్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. అందుకే సినిమాను సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ చేశారు.ఇక తమిళ పరిశ్రమలో ఓ పక్క విజయ్ సేతుపతి హీరోగా లీడ్ సినిమాలు చేస్తూనే విలన్ గా మెప్పిస్తున్నాడు. తెలుగులో ఉప్పెనలో శేషారాయణం రోల్ చేసిన విజయ్ సేతుపతి ఆ సినిమాలో ఆ పాత్రలో ఆయన తప్ప వేరే ఎవరు అంత బాగా చేయలేరని అనిపించేలా చేశారు. ఇక తమిళ్ లో మాస్టర్, విక్రం ఇలా ప్రతి సినిమాలో విలన్ గా ఆడియన్స్ ను అలరిస్తున్నారు. కోలీవుడ్ లో సూర్య కూడా రోలెక్స్ పాత్రలో తనలోని నెగిటివ్ షేడ్ తో అదరగొట్టాడు. రోలెక్స్ ఫుల్ సినిమా కోసం ఆడియన్స్ అంతా ఎదురుచూస్తున్నారు.మలయాళం నుంచి ఫహద్ ఫాజిల్ ఎలాంటి సినిమాలో అయినా నటించే సత్తా ఉన్న నటుడిగా ప్రూవ్ చేసుకుంటున్నాడు. ఫహద్ సినిమాలో ఉన్నాడు అంటే ఒక వెరైటీ రోల్ లో మెప్పిస్తాడని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. పుష్ప సినిమాలో ఫహద్ చేసిన పాత్ర హైలెట్ గా మారింది. పుష్ప 2 లో ఇది నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని టాక్.కన్నడ పరిశ్రమ నుంచి వచ్చిన కిచ్చ సుదీప్ అక్కడ ఆయన స్టార్ హీరో అయినా తెలుగులో ఈగ సినిమాలో విలన్ గా మెప్పించారు. తానొక స్టార్ అయ్యుండి విలన్ గా ఆయన నటించిన తీరు ఇంప్రెస్ చేసింది. ఇప్పటికీ తెలుగులో నెగిటివ్ రోల్ వస్తే చేసేందుకు సిద్ధమని అంటున్నాడు కిచ్చ సుదీప్.స్టార్ హీరోలే కాదు యువ హీరోలు కూడా విలన్ గా మెప్పించేందుకు రెడీ అంటున్నారు. ఈమధ్య సినిమాల్లో విలన్ పాత్రలు కూడా సంథింగ్ స్పెషల్ గా ఉంటున్నాయి కాబట్టి విలన్ గా కూడా నటించి వావ్ అనిపించేస్తున్నారు.

# బాలయ్య వారసుడి డెబ్యూకి 100 కోట్లు!

నటసింహ బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఖరారైన సంగతి తెలిసిందే. దర్శకుడిగా ప్రశాంత్ వర్మని రంగలోకి దించారు. ఇదే సినిమాతో బాలయ్య చిన్న కుమార్తే తేజస్విని నిర్మాతగా పరిచయం అవుతోంది. అయితో తానొక్కరే సోలోగా నిర్మించడం లేదు. చెరుకూరి సుధాకర్ తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్- లెజెండ్ సినిమాస్ సంయుక్తంగా నిర్మాణం చేపడుతున్నాయి.మరి ఈ సినిమా బడ్జెట్ ఎంత అంటే? 100 కోట్లు అనే మాట వినిపిస్తుంది. ప్రశాంత్ వర్మ యూనివర్స్ నుంచే దీన్ని తెరకెక్కించే ప్లాన్ లో ఉండటంతో 100 కోట్లు అంచనా వేస్తున్నారు. సాంఘిక కథకు మైథాలజీని జోడించిన కథ గా వినిపిస్తుంది. పాన్ ఇండియాలోనే చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. మోక్షజ్ఞని సూపర్ హీరోగా లాంచ్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. హనుమాన్ తరహా ఫాంటసీ థీమ్ లో నే ఉంటుందని అంతా భావిస్తున్నారు.అయితే మోక్షజ్ఞ డెబ్యూకి 100 కోట్లు పెట్టడం అన్నది ఎంత వరకూ నిజం అన్నది తెలియదు. ఒకవేళ పెడితే అది రిస్క్ అవుతుందా? అన్న సందేహాలు తె రపైకి వస్తున్నాయి. కానీ ఇక్కడ రిస్క్ అనే మాట ఉండకూడదు. మోక్షజ్ఞ నందమూరి వారసుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు అంటే? ఇది చిన్న విషయం కాదు. తాతయ్య ఎన్టీఆర్ పెద్ద హీరో.. ఆయన వారసత్వంతో బాలయ్య ఇండస్ట్రీకి చిన్నప్పుడే వచ్చేసారు.ఇప్పుడు వాళ్లిద్దరి వారసత్వం పుణికి పుచ్చుకుని మోక్షజ్ఞ బరిలోకి దిగుతున్నాడు. అతడిపై ప్రేక్షకా భిమానుల్లో ఎన్నో అంచనాలున్నాయి. మోక్షజ్ఞ 100 శాతం హీరో మెటీరియల్ . అందులో ఎలాంటి డౌట్ లేదు. 100 కోట్లకు న్యాయం చేగల నటుడు. చైల్డ్ ఆర్టిస్ట్ తేజ సజ్జాని పెట్టుకునే ప్రశాంత్ వర్మ 400 కోట్ల వసూళ్లు తెచ్చే సినిమా చేసాడు. అలాంటింది బాలయ్య వారసుడితో ఇంకే రేంజ్ లో అతడి ప్లానింగ్ ఉంటుందన్నది? చెప్పాల్సిన పనిలేదు. ఆ నమ్మకంతోనే తేజస్విని కూడా నిర్మాతగా పరిచయం అవుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com